సాక్షి 24|7
విశాఖ సిటీ
శనివారం 19-8-2017

కెమెరా కనికట్టు..

ఈ లైటింగ్ ఎఫెక్టు



ఉన్నది ఉన్నట్లు చూపించడం కెమెరా పని.. వాస్తవ దృశ్యానికి హంగులద్దడం.. అదనపు మెరుపులతో మురిపించడం ఆ కెమెరా కంటికి సాంకేతికత నేర్పిన విద్య. రాత్రివేళ వాహనాల బారులు వెలువరించే వెలుగులను.. ఇలా వెలుగుతోరణాలు పరుగులిడుతున్నట్లు చూపడం ఫొటోగ్రఫీలో వచ్చిన సృజనాత్మక మార్పు ఫలితమే.

- ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా
ప్రత్యేక ఫీచర్ సెంటర్‌స్ప్రెడ్‌లో..

శ్రీకృష్ణాపురంలోని సింహాచలం అప్పన్న గోశాల



- అక్కడంతా చిరుద్యోగిదే ఇష్టారాజ్యం
- ఈవోకు నమ్మినబంటు కావడమే అర్హత
- ఏఈవో, సూపరింటెండెంట్ ఉన్నా నామమాత్రమే

అప్పన్న గోశాల, నృసింహవనం..

ఫిట్టర్‌దే పెత్తనం

వందెకరాల క్షేత్రం.. అందులో 250 కోడెదూడలు, గోవులతో కూడిన గోశాల.. ఆపై కూరగాయలు, ఇతర ఫలసాయ తోటల సాగు.. వెరసి అది నృసింహవనం.. సింహాచల దేవస్థానం ఆస్తి.. ఈ భారీ క్షేత్రం పర్యవేక్షణకు ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి.. మరో సూపరింటెండెంట్.. అయితే పేరుకే వారు పర్యవేక్షణాధికారులు.. పెత్తనమంతా ఓ ఫిట్టర్‌దే.. నృసింహవనంతో ఏమాత్రం సంబంధం లేని సదరు చిరుద్యోగి చెరలో గోశాల బందీ అయ్యింది.. పర్యవేక్షణాధికారులతో సహా ఎవరూ అటువైపు కన్నెత్తి చూడరు.. కనీసం అక్కడేం జరుగుతోందన్న సమాచారం కూడా వారికి అందదు.. కారణం.. పెత్తనం చెలాయిస్తున్న చిరుద్యోగి దేవస్థానం ఈవోకు నమ్మిన బంటు కావడమే.. ఇప్పటికే వివాదాస్పదుడన్న ఆరోపణలు మూటగట్టుకున్న ఆ ఉద్యోగి గోశాలను తన ఇష్టారాజ్యంగా మార్చేసుకున్నాడు.

అసలు అక్కడ ఎన్ని కోడెదూడలున్నాయి.. ఎన్ని ఆవులున్నాయి.. వాటి నిర్వహణ ఎలా ఉంది.. ఎన్ని లీటర్ల పాలు వస్తాయి... గోశాల నిధులు ఏమవుతున్నాయి.. నృసింహవనంలో పండించే కూరగాయలు ఎక్కడికి వెళుతున్నాయన్న లెక్కా జమా లేదు.. అడిగే నాథుడూ లేడు.

2లో

- సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం

మద్యం మత్తులో..

రయ్.. రయ్..



- పెరుగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- ఈ ఏడాది జూలై వరకు 13,278 కేసులు నమోదు

5లో

పూడికతీత..

అక్రమార్కులకు మేత

6లో

ఎన్‌ఏడీ ..

వీడని ముడి



- ఫ్లైఓవర్ పై వుడా మల్లగుల్లాలు
- తేలని నిధుల కేటాయింపు
- సమీపిస్తున్న గడువు

12లో

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్, విశాఖపట్నం

DCCB, VSP

డా॥ వై.యస్.ఆర్. సహకార భవన్, 58-14-57/2,
ఉడా లేఅవుట్, మర్రిపాలెం, ఎన్.హెచ్-16, విశాఖపట్నం -9
(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యము కల్గియున్న మరియు రిజర్వు బ్యాంకు లైసెన్స్ పొందిన బ్యాంకు)
ఫోన్ నెంబర్లు: 99891 15520, 73311 08714

అద్దె బకాయిలు చెల్లించని లాకర్ల తెరుచు ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులకు తమ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ చెల్లించని కారణముగా బ్యాంకు నిబంధనల ప్రకారం తే:29-08-2017ది ఉదయం ఈ దిగువ తెలిపిన బ్రాంచి ఆవరణములలో సదరు అద్దె లాకర్లను తెరవబడును.

తెరువబడే లాకర్ల వివరములు

వ.నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త	గ్రామం	లాకర్ నెం.
కంచరపాలెం - సెల్: 9989115507				
1.	పి.సి.హెచ్.ఆదినారాయణ	పి.శ్రీనివాసులు	పోతినమల్లయ్యపాలెం	319
2.	ఎ.భాను	అబ్దుల్ గని	కంచరపాలెం	434
ఎం.వి.పి.కోలనీ బ్రాంచ్ - సెల్: 9989115510				
1.	ఎం.బాలాజీరావు	---	బాలాజీ హిల్స్, విశాఖ	51
2.	జి.భక్తవిజయన్	జి.ఎలీషారావు	ఎం.వి.పి.కోలనీ	93
మధురవాడ - సెల్: 9989115526				
1.	ఎం.ఉదయభాస్కరరెడ్డి	---	ఆర్.హెచ్.బి.కోలనీ, పి.ఎం.పాలెం	25
2.	ఎస్.రామారావు	---	ఆర్.హెచ్.బి.కోలనీ, పి.ఎం.పాలెం	54
3.	ఎ.జి.ముల్లర్	---	ఆర్.హెచ్.బి.కోలనీ, పి.ఎం.పాలెం	61
4.	పి.కృష్ణకుమార్	ఆంజనేయులు	గణేష్‌నగర్, మధురవాడ	82
5.	ఎ.వెంకటేశ్వరరావు	లక్ష్మయ్య	కామాక్షినగర్, కంచరపాలెం	126
6.	ఎస్.శైలజ	ఎ స్.ఎల్.మూర్తి	మిథిలాపురి కోలనీ, మధురవాడ	144
సీతమ్మధార - సెల్: 9989115512				
1.	డి.ఎస్.ఎన్.రాజు		మధురానగర్	1
2.	ఎ.పద్మావతి	వై.దేవరాజు	చినవాల్తేరు	5
3.	టి.వి.భాస్కరరావు		మద్దిలపాలెం	41
4.	కె.వీరునాయుడు		హెచ్.బి.కోలనీ	66
5.	వి.రంగారావు		నెల్లూరు	67
6.	ఎం.కృష్ణకుమారి		సీతమ్మధార	69
7.	బి.రవికుమార్		రాజేంద్రనగర్	72
8.	ఎన్.సూర్యనారాయణ		బి.ఎన్.లే-అవుట్	42
9.	ఎం.కృష్ణ		సీతమ్మధార	73
10.	ఎ.సత్యనారాయణరావు	సుబ్బారావు	మురళీనగర్	29
11.	వి.రామకృష్ణమూర్తి		డాక్టర్స్ కాలనీ	39
ద్వారకానగర్ - సెల్: 9989115503				
1.	కె.ప్రమీలాదేవి	కె.వి.వి.గోపొరాజు	శ్రీనివాసనగర్ కోలనీ, హైదరాబాద్	12
2.	పి.ఇందిరా		లలితాకోలనీ, విశాఖపట్నం	28
3.	కె.బంగార్రాజు	సీతారామరాజు	అలమండ, విజయనగరం జిల్లా	42
4.	ఇ.అన్నపూర్ణ	రవిప్రకాష్	ఉడా చిల్డ్రన్ థియేటర్ ఎదురుగా, విశాఖ	44
5.	వి.వి.ఎస్.ఎస్.వర్మ	వి.వి.ఎస్.ఎస్.ఎల్.ఎన్.రాజు	సీతమ్మధార, విశాఖపట్నం	46
6.	బి.కన్నతల్లి		డాబాగార్డెన్స్, విశాఖపట్నం	69
7.	కె.నరసింహారావు		రిహేబిటేషన్ డివిజన్, స్టీల్‌ప్లాంట్, విశాఖ	73
8.	కె.కామేశ్వరి		లలితానగర్, విశాఖపట్నం	72
9.	ఎ.వి.ఆర్.మూర్తి		సిబిఎం కాంపౌండ్, విశాఖపట్నం	94
10.	వి.కృష్ణ		రేసపువానిపాలెం, విశాఖపట్నం	225
11.	ఆర్.ఎస్.ఎన్.ఎన్.రాజు	సూర్యనారాయణరాజు	మాకవరపాలెం, విశాఖపట్నం	22
విశాఖపట్నం - సెల్: 9989115502				
1.	జి.అప్పలరాజు		కొత్తవెంకోజీపాలెం, విశాఖ	122
2.	కె.నాగరత్నం		రాజప్పనాయుడు వీధి, విశాఖ	124
3.	బొల్లు నాగేశ్వరరావు		అప్సర హోటల్ దగ్గర, విశాఖ	127
4.	ఎల్.ప్రకాశరావు	సత్యనారాయణ	చెంగలరావుపేట, విశాఖపట్నం	135
రైల్వే న్యూకోలనీ - సెల్ 9989115514				
1.	కతనపల్లి వెంకట రామమోహనరావు	అమ్మిరాజు	సి.బి.ఎం.కాంపౌండ్, విశాఖ	1
2.	మూల దామోదరరావు	నర్సింగరావు	కంచరపాలెం, విశాఖపట్నం	33
3.	తంబాబత్తుల రవి	సూర్యనారాయణ	వాకలపూడి దగ్గర, కాకినాడ	34
4.	జి.రత్నకుమారి		రైల్వే న్యూకోలనీ, విశాఖపట్నం	35
5.	కాండ్రేగుల నూకరాజు	సూర్యనారాయణ	రాంనగర్, విశాఖపట్నం	37
6.	బర్ల ఈశ్వరి		అక్కయ్యపాలెం, విశాఖపట్నం	45
7.	కె.ఆర్.అనిల్‌కుమార్	గోపాలరావు	అక్కయ్యపాలెం, విశాఖపట్నం	71
8.	అవసరాల భారతి	సుధాకర్	టి.ఎస్.ఎన్.కోలనీ, విశాఖపట్నం	73
9.	రాజారెడ్డి		కృష్ణానగర్, విశాఖపట్నం	34
10.	వై.వి.నరసింహమూర్తి	జోగారావు	అక్కయ్యపాలెం, విశాఖపట్నం	64
విశాలాక్షినగర్ - సెల్: 9989115515				
1.	గడగొత్తు సాంభశివరావు		డెయిరీఫాం, విశాఖపట్నం	16
2.	సిహెచ్.పోతారెడ్డి సిహెచ్.సీతారత్నం		విశాలాక్షినగర్, విశాఖపట్నం	114
గాజువాక బ్రాంచ్ - సెల్:9989115504				
1.	కె.వి.రామయ్య, రేణుకాంబ రాఘవయ్య		జి-18, గాంధీనగర్, పాతగాజువాక,	26
2.	కమలాంచల్, కన్నయ్య		25-225/బి, బి.సి.రోడ్, గాజువాక,	29
3.	కె.రమేష్‌బాబు		5-110/1, చైతన్యనగర్, గాజువాక,	30
4.	ఎన్.సతీష్	ఎన్.వెంకటరావు	5-112/1, చైతన్యనగర్, గాజువాక	31
5.	కె.వి.రామయ్య, రేణుకాంబ రాఘవయ్య		జి-18, గాంధీనగర్, పాతగాజువాక	36
6.	పి.రాంబాబు, శ్రీదేవి			45
7.	జి.శ్రీనివాసరావు, ఎ.వెంకటేశ్వరరావు		పాతగాజువాక	69
8.	పి.జయలక్ష్మి, పి.నరసింహం			87
9.	టి.గురుమూర్తిరెడ్డి, టి.విజయలక్ష్మి		వెంకన్నపాలెం, పెదగంట్యాడ	89
10.	టి.గురుమూర్తిరెడ్డి, టి.విజయలక్ష్మి		వెంకన్నపాలెం, పెదగంట్యాడ	137
గాంధీ ప్లేస్ - సెల్: 9989115505				
1.	నోరి సూర్యకాంతం	డా॥ ఎస్.శాస్త్రి	పెదవాల్తేరు, విశాఖపట్నం-17	ఎ/20/32
2.	వీరమాచినేని రాజేంద్రప్రసాద్		పాండురంగ లేఅవుట్, విశాఖపట్నం	ఎ/23/4
3.	పట్నాల వీరభద్రరావు		చెంగల్రావుపేట, విశాఖపట్నం-01	ఎ/34/25
4.	కె.వెంకటేశ్వరరావు		ద్వారకానగర్, విశాఖపట్నం -16	బి/2/72
5.	డి.హరినారాయణ		వాల్తేర్, విశాఖపట్నం	బి/7/29
6.	కె.అప్పారావు		ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-17	బి/8/59
7.	భీశెట్టి నాయుడురాజు	అప్పలనాయుడు	గవర కంచరపాలెం, విశాఖపట్నం	బి/17/60
8.	బి.పుష్పవల్లి	(లేటు) బి.వి.రాఘవరావు	ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం	బి/20/66
9.	మొక్కరాల నాగేంద్రనాథ్		మధురవాడ, విశాఖపట్నం	బి/22/6
10.	దువ్వూరి దేవకినందన	C/o. వి.ఎల్.ఎన్.శాస్త్రి	గంగిపేట, విశాఖపట్నం-02	బి/24/47
11.	కె.వి.సత్యనారాయణ		ఎంవిపి కాలనీ, విశాఖపట్నం	బి/33/75
12.	కె.సూర్యనారాయణ	కె.నారాయణరావు	చినవాల్తేరు, విశాఖపట్నం	బి/36/56
13.	ఎన్.నాగేశ్వరరావు		నక్కవానిపాలెం, విశాఖపట్నం-13	బి/40/16
14.	చలసాని బాల నాగేంద్రబాబు		మధురానగర్, విశాఖపట్నం -16	బి/42/24
15.	నగిరి పరమేశ్వరరావు		వాల్తేరు, విశాఖపట్నం	బి/45/9
16.	బి.అప్పలనాయుడు		శ్రీనగర్, విశాఖపట్నం	బి/47/17
17.	రాజసాగి డి.వి.పి.వి, సుభద్రాదేవి		వాల్తేర్ అప్‌లాండ్స్, విశాఖపట్నం -03	బి/51/25
18.	రాజసాగి కృష్ణ వర్మ		వాల్తేర్ అప్‌ల్యాండ్స్, విశాఖపట్నం-03	బి/54/34
మర్రిపాలెం - సెల్: 9989115509				
1.	ఆర్.లక్ష్మీ తులసి		విశాఖపట్నం	59
2.	కె.వి.వి.ఎస్.ఎన్.రాజు	కె.ఉమాదేవి	విశాఖపట్నం	79
3.	మొహమ్మద్ ఇబ్రహిం		విశాఖపట్నం	82
4.	వై.రామారావు	కె.వి.నారాయణ	విశాఖపట్నం	95
5.	ఐ.డి.సాంభశివరావు		విశాఖపట్నం	122
6.	యు.స్వరాజ్యలక్ష్మి		విశాఖపట్నం	135

సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి

'జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో డిపాజిట్ చేయండి - గ్రామీణాభివృద్ధికి తోడ్పడండి'
సహకార సంస్థలు మెరుగైన సమాజాన్ని నిర్మిస్తాయి

అప్పన్న గోశాల, నృసింహవనం..

ఫిట్టర్‌దే పెత్తనం



శ్రీకృష్ణాపురంలోని సింహాచలం అప్పన్న గోశాల

- అక్కడంతా చిరుద్యోగిదే ఇష్టారాజ్యం
- ఈవోకు నమ్మినబంటు కావడమే అర్హత
- ఏఈవో, సూపరింటెండెంట్ ఉన్నా నామమాత్రమే
- లెక్కాపత్రం లేని జమాఖర్చులు
- పాలు, ఇతర ఫలసాయాలు ఎక్కడికెళుతున్నాయో తెలియదు
- అడిగే సాహసం ఎవరూ చేయరు

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలోని గోశాల నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులు మొక్కు రూపంలో సమర్పిస్తున్న కోడెదూడల నిర్వహణ.. వాటి పోషణ నిమిత్తం దాతలు అందించే నిధుల లెక్కలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పన్న క్షేత్రానికి చెందిన గోశాల నాలుగేళ్ల కిందటి వరకు సింహాచలంలోనే ఈవో ఇంటికి సమీపంలోనే ఉండేది. భక్తులు సమర్పించిన కోడెదూడలను దేవస్థానం బహిరంగ వేలం వేసి విక్రయాలు జరిపేది. కానీ 2013లో కోడెదూడలను వేలం వేయరాదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పటి నుంచి కోడెదూడలను గోశాలకు తరలిస్తున్నారు. అదే ఏడాది మే నెలలో సరైన సంరక్షణ లేక 40కిపైగా కోడెదూడలు ఒకేసారి మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. అప్పటి ప్రభుత్వ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన గోశాలను ముడసర్లోవ సమీపంలోని శ్రీకృష్ణాపురం వద్ద వంద ఎకరాల్లో నెలకొల్పారు. పాత గోశాలలో ఉన్న గోవులు, కోడెదూడలను అక్కడికి తరలించారు. ఇక్కడ గోవుల మేతతోపాటు దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి కావాల్సిన కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. గతంలో జరిగిన దుర్ఘటనలు పునరావృతం కాకుండా నిర్వహణ బాధ్యతలను ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(ఏఈవో). సూపరింటెండెంట్లకు అప్పజెప్పారు. ఆ లెక్కన ప్రస్తుతం ఏఈవోగా పనిచేస్తున్న ఎం.కృష్ణమాచార్యులు, సూపరింటెండెంట్ డి.బంగారునాయుడు గోశాల, నృసింహవనాలను పర్యవేక్షించాలి. కానీ వాస్తవానికి అక్కడ జరుగుతున్న తంతే వేరు. ఆ ఇద్దరు అధికారులే కాదు.. ఏ ఉన్నతాధికారి కూడా గోశాల వైపు కన్నెత్తి చూడరు.

అంతా.. హరి..రాజ్యమే

గోశాల, నృసింహవనాల ఇన్‌చార్జిగా దేవస్థానంలోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో ఫిట్టర్ కమ్ మెకానిక్‌గా ఉన్న డి.వి.ఎస్.రామరాజు అలియాస్ హరి వ్యవహరించడం వివాదాస్పదమవుతోంది. తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేటకు చెందిన ఇతను దేవస్థానం ఈవో రామచంద్రమోహన్‌కు నమ్మినబంటుగా పేరొందాడు. ఈ వో చేయాల్సిన పనులన్నీ ఇతగాడే చక్కబెడు తూ షాడో ఈవోగా ఇప్పటికే ముద్రపడ్డాడు. దే వస్థానంలో ఈవోతో ఏ పని అవ్వాలన్నా ముం దుగా హరిని సంప్రదిస్తే చాలన్న ప్రచారం బ లంగా ఉంది. చందనోత్సవాల సమయంలో కూడా సదరు హరి చేసిన ఓవర్ యాక్షన్‌పై ప్రజాప్రతినిధులు కూడా మండిపడ్డారు. గత ఏడాది జరిగిన బదిలీల్లో సింహాచలం దేవస్థానం నుంచి వెళ్లిన పలువురు ఉద్యోగులను ఈ ఏడాది మళ్లీ ఇక్కడికి తీసుకురావడంలో ఈ హరే కీలకంగా వ్యవహరించాడన్న వాదనలు ఉన్నాయి. ఈవోతో అతని సాన్నిహిత్యం, దేవాదాయ శాఖలో అతని ప్రాబల్యం మాట ఎలా ఉన్నా.. ప్రతిష్టాత్మకమైన గోశాల పెత్తనాన్ని అతనికి కట్టబెట్టేయడం విమర్శల పాలవుతోంది. గోశాలలో ఎన్ని కోడెదూడలు ఉన్నాయి.. వాటి సంరక్షణ ఎలా ఉందనేదానిపై దేవస్థానం అధికారుల వద్ద కూడా సరైన సమాచారం లేదంటే.. దాని నిర్వహణ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ఇదే గోశాలపై ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తాయి, గోవులను బయటకి తరలించి అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కొత్తవలస సంత, పూర్ణామార్కెట్ సెంటర్‌లో వ్యాన్లలో ఆవులను తరలిస్తుండగా పట్టుబడిన సందర్భాలు ఉన్నాయి. మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆరోపణలున్న ఓ చిరుద్యోగికి గోశాల నిర్వహణ అప్పజెప్పేయడంపై అభ్యంతరాలు వ్యకమవుతున్నాయి.

ఎవరి లెక్క వారికి వెళ్తోందా..?

ఇక గోశాలకు ఎన్ని విరాళాలు వస్తున్నాయి.. నిర్వహణకు ఎంత ఖర్చవుతుందనే జమాఖర్చుల లెక్క అంతా హరే చూడటంపై విమర్శలు రేగుతున్నాయి. ప్రతి పూట సుమారు 50 లీటర్ల పాలు దేవస్థానానికి ఇక్కడి నుంచి పంపిస్తుంటారు. అలాగే అన్నదానానికి కావాల్సిన కూరగాయలను ఇక్కడి నుంచే వంటశాలకు తరలిస్తుంటారు. అయితే పాలు, కూరగాయాలు ఎంతమేరకు సవ్యంగా దేవస్థానానికి చేరుతున్నాయన్నది అనుమానమే. దేవస్థానానికంటే ముందు అధికారులు, సంబంధిత ఉద్యోగులు ..నీకింత.. నాకింత అని వాటాలు పంచుకున్న తర్వాతే మిగిలినవి దేవస్థానానికి తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

హిందీ అనుసంధానంతో భాషావ్యాప్తి

ఏయూ వీసీ నాగేశ్వరరావు



సదస్సులో మాట్లాడుతున్న ఏయూ వీసీ ప్రొ.నాగేశ్వరరావు, చిత్రంలో డీడీ డైరెక్టరేట్ జేడీ సత్యప్రకాష్, ఏడీజీ ఇంజనీరింగ్ రాజు వర్గీస్



సదస్సుకు హాజరైన 5 రాష్ట్రాల దూరదర్శన్ అధికారులు

విశాఖసిటీ:

అన్ని భాషల నుంచి పదాలు తీసుకునే సామర్థ్యం హిందీ భాషతో పాటు ప్రాంతీయ భాషలకు ఉందని ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఐదు రాష్ట్రాలకు చెందిన దూరదర్శన్ అధికారులతో రాజభాషపై వర్క్‌షాప్‌తో పాటు సదస్సు నిర్వహించారు. విశాఖ రీజియన్ దూరదర్శన్ అధికారులు సుబ్బారావు, కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఏయూ వీసీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీసీ మాట్లాడుతూ ప్రాంతీయ భాషలతో రాజభాష హిందీని అనుసంధానం చేస్తే భాషా వ్యాప్తికి మరింత దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. మన దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేది ఒక్క హిందీ భాషేనన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీని ఎలా అమలు చెయ్యాలనే అంశంపై దూరదర్శన్ ఢిల్లీ డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ సత్యప్రకాష్, ఏయూ మాజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఎస్ఎం ఇక్బాల్ సూచనలిచ్చారు.

999 @ రూ.1.47 లక్షలు

మర్రిపాలెం(విశాఖ ఉత్తర):

రవాణా కార్యాలయంలో శుక్రవారం ఫ్యాన్సీ నంబర్లకు పోటీ వాతావరణం ఏర్పడింది. 16 ఫ్యాన్సీ నంబర్లు శుక్రవారం అందుబాటులో ఉంచారు. ఏపీ 31 డీఎఫ్ సిరీస్‌లో నంబర్ 999 రూ.1.47 లక్షల ధరకు వెళ్లింది. ఇంకా నంబర్ 1111 రూ.83,500, నంబర్ 2222 రూ.40,500, నంబర్ 2799 రూ.36 వేలు, నంబర్ 3366 రూ.41,300, నంబర్ 3699 రూ.28,500, నంబర్ 4545 రూ.35 వేలు పలికాయి. ఈ నంబర్లకు ఇద్దరు అంతకు మించిగా పోటీ పడటంతో బిడ్డింగ్ ద్వారా నంబర్లు కేటాయించారు. మిగతా నంబర్లు సింగిల్ బిడ్ రావడంతో పోటీ లేకుండా కనీస ధరలతో మంజూరు చేశారు. శనివారం మరో 18 నంబర్లు రిజర్వేషన్ పద్ధతిలో అప్పగించడానికి రవాణా వర్గాలు ఏర్పాటు చేస్తున్నాయి.

ముగ్గురు ఏడీలకు నోటీసులు?

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): సర్వే ఇన్‌స్పెక్టర్ గణేష్ కలెక్టరేట్‌లో పనిచేసిన కాలంలో ఉన్న ముగ్గురు సర్వే శాఖ ఏడీలకు నోటీసులు జారీ చేసేందుకు సిట్ రంగం సిద్ధం చేసిందని సమాచారం. గణేష్ 2005 నుంచి 2009 వరకు కలెక్టరేట్‌లో పని చేశారు. ఆ సమయంలో సర్వే శాఖలో ఏడుగురు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేశారు. వారిలో ముగ్గురికి గణేష్ అక్రమాలతో సంబంధం ఉన్నట్లుగా సిట్ నిర్ధారణకు వచ్చిందని సమాచారం. ఆ ముగ్గురు ఏడీలకు శనివారం నోటీసులు జారీ చేసేందుకు సిట్ కలెక్టర్‌కు సిఫార్సు చేసే అవకాశం కనిపిస్తోంది.

కేజీహెచ్‌లో కలెక్టర్‌కు వైద్య పరీక్షలు


పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ) : విశాఖ జిల్లా కలెక్టర్, కేజీహెచ్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ కేజీహెచ్‌లో శుక్రవారం ఎంఆర్ఐ స్కాన్ తీయించుకున్నారు. కుడి భుజంలో వస్తున్న నొప్పి కారణంగా ఆస్పత్రికి వచ్చిన కలెక్టర్‌కు వైద్య పరీక్షల అనంతరం మెడాల్‌లో స్కాన్ తీశారు.



ఎంఆర్ఐ స్కాన్ అనంతరం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున

అభివృద్ధి పనుల పరిశీలన : వైద్య పరీక్షల అనంతరం కలెక్టర్ ఆస్పత్రి ఆవరణలో రూ.80 కోట్లతో నిర్మిస్తున్న సీఎస్ఆర్ ప్రాజెక్ట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవంతిని అనుకున్న సమయానికి పూర్తిచేసి అప్పగించాలని కాంట్రాక్టరును ఆదేశించారు. ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని, రెండో ఫేజ్ పనులు త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీర్లు, ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. అనంతరం మెడాల్‌లోని రేడియాలజీ విభాగాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.ధర్మారావు, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఆర్ఎంవో డాక్టర్ బి.బంగారయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

రిజిస్ట్రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం

మద్రిపాలెం: జిల్లా ఉపాధి కార్యాలయంలో త్వరితగతిన కంప్యూటర్ రిజిస్ట్రేషన్ కార్డుల పంపిణీ జరుపుతున్నట్టు జిల్లా ఉపాధి అధికారి (క్లరికల్) ఇ.వెంకటరత్నం తెలియజేశారు. జూన్ నెలలో స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగాల కోసం దర ఖాస్తు చేసిన అభ్యర్థులకు మాన్యువల్ పద్ధతిలో కార్డులు అందచేసినట్టు తెలిపారు. క్రమ సంఖ్య 3,804 నుంచి 17,052 వరకు మాన్యువల్ కార్డులు కలిగిన వారందరినీ కంప్యూటర్ కార్డులు పొందేందుకు ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. అన్ని పని దినాలలో సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఈనెల 20న ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా ఉపాధి కార్యాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఒరిజినల్ మాన్యువల్ రిజిస్ట్రేషన్ కార్డు, ఆధార్ జెరాక్స్, అదనపు విద్యార్హతలుంటే అందుకు సంబంధించిన ధ్రువపత్రాలతో నేరుగా హాజరై కంప్యూటర్ రిజిస్ట్రేషన్ కార్డులు పొందవచ్చని ఆయన తెలిపారు.

గీతం పరిశోధకురాలికి యురోపియన్ అవార్డు



డాక్టర్ శాంతిలత

సాగర్‌నగర్ (విశాఖ–తూర్పు): గీతం విశ్వ విద్యాలయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతిలత పాండ్రంగి ప్రతిష్టాత్మక యూరోపియన్ అవార్డుకు ఎంపికయ్యారు. యూరోపియన్ మాలిక్యులర్ బయాలజీ ఆర్గనైజేషన్ డాక్టర్ శాంతిలతను బర్సరీ అవార్డుకు ఎంపిక చేసినట్లు ప్రకటించింది. క్యాన్సర్ స్టెమ్ సెల్స్‌పై విస్తృత అధ్యయనాలు జరుపుతున్న డాక్టర్ శాంతిలత రొమ్ము క్యాన్సర్‌పై రెండు విశిష్టమైన క్యాన్సర్ సెల్‌లైన్స్‌ను పరిశోధనలో గుర్తించారు. క్యాన్సర్ చికిత్సా విధానంలో అంతర్జాతీయంగా ప్రయోజనం కలిగించేలా పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు క్రొయేషియాలో జరగనున్న అంతర్జాతీయ సదస్సులో తన పరిశోధన ఫలితాలను డాక్టర్ శాంతిలత సమర్పించనున్నారు. స్టెమ్‌నెస్ ఇన్ బ్రస్ట్ క్యాన్సర్ స్టెమ్‌సెల్స్ అనే అంశంపై అధ్యయనం ఫలితాలను వెల్లడించనున్నారు. భారతదేశం నుంచి యురోపియన్ అవార్డుకు ఎంపికైన ఏకైక పరిశోధకురాలు డాక్టర్ శాంతిలత కావడం విశేషం. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శాంతిలతను అభినందించారు.

రేపు జిల్లా స్థాయి యోగా పోటీలు

సీతమ్మధార (విశాఖ ఉత్తరం): జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్, సీతమ్మధారలో ఉన్న శ్రీ కృష్ణమందిర్‌లో ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. వివిధ వయసులవారు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. పూర్తి వివరాలకు 98660 77307 నంబరులో సంప్రదించాలని కోరారు.

నగరంలో నేడు

- ఉదయం 6.30 గంటలకు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బీచ్ రోడ్, వైజాగ్ సెంట్రల్ పార్క్ వంటి పలు ప్రాంతాల్లో కార్యక్రమాలు
- 9.15 గంటలకు హోటల్ గ్రీన్ పార్క్‌లో టెక్ గర్ల్ కార్యక్రమంలో మంత్రి వైఎస్ చౌదరి పాల్గొంటారు.
- 11 గంటలకు విశాఖ మ్యూజియంలో ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం
- సాయంత్రం 4 గంటలకు హోటల్ దసపల్లాలో కనకమహాలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,380
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	27,950
వెండి కిలో ధర	40,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	362.00
విజయనగరం	366.00
శ్రీకాకుళం	366.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





ఆనందో బ్రహ్మ : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, వీమ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

నేనేరాజు నేనే మంత్రి : జ్యోతి : విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, శ్రీరామా : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00 సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

జయ జానకి నాయక : వీ మ్యాక్స్ స్క్రీన్–3, 11.30, 2.30, 6.30,10.00, శరత్ విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, శ్రీవెంకటేశ్వర : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00, కామేశ్వరి : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40. సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

లై : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15, వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30, మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00,కిన్నెర : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30,శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 : (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45, సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

గౌతమ్‌నంద : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,

తిరుమల సమాచారం



- తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాం.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు– ఖాళీ లేవు
- రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ–ఖాళీ లేవు
- వసంతోత్సవం– ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

22860/25488°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	ఈట్ అవుట్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	సరదాగా కాసేపు
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యూక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థకు లోక్ అదాలత్ నోటీసు

- 24న కోర్టుకు హాజరు కావాలని ఆదేశం

విశాఖ లీగల్: రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ నిర్లక్ష్యం కారణంగా తన చేయి పోయిందని, మూత్ర పిండాలు దెబ్బతిన్నాయని, సహాయం కోసం ఆశ్రయించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఓ వ్యక్తి నగరంలోని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థను ఆశ్రయించాడు. ఈ వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సంబంధిత అధికారులకు నోటీసులు జారీచేశారు. ఈ నెల 24న వ్యక్తిగతంగా లోక్ అదాలత్‌కు హాజరు కావాలని ఆదేశించారు. వివరాలిలా ఉన్నాయి. బాధితుడు బి.ముత్యాలనాయుడు (45) విశాఖ జిల్లా చీడికాడ మండలం నివాసి. ఈ ఏడాది మే 9న నగరంలో ఎన్.వెంకటగిరి అనే వ్యక్తి ఇంట్లో పని చేయడానికి వెళ్లాడు. మేడపైన రంగులు వేస్తుండగా ఆ పైనుంచి విద్యుత్ వైర్లు వెళ్తున్నాయి. ఆ తీగలు తగలడంతో ముత్యాలనాయుడు చేయికి తీవ్రంగా గాయమైంది. కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వైద్యులు ఎడమ చేతిని పూర్తిగా తొలగించారు. మూత్ర పిండం పాడైపోయింది. సహాయం కోసం అర్థించినా విద్యుత్ సంస్థ అధికారులు స్పందించలేదు. దీంతో న్యాయవాది పి.పోలినాయుడు ద్వారా ముత్యాలనాయుడు లోక్ అదాలత్‌ను ఆశ్రయించారు. న్యాయమూర్తి సనపల దామోదర రావు కేసును పరిశీలించి ఈ నెల 24వ తేదీకి వాయిదా వేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

ఆరిలోవ(విశాఖ తూర్పు): రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఒకటో వార్డు పరిధి వెర్నిదుర్గానగర్‌లో గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో గంటి రాము(65) కిరాణా సామాన్లు కొనడానికి వెళుతున్నాడు. అదే సమయంలో టీపీసీ పాయింట్ నుంచి ఆరిలోవ కాలనీ వైపు బైక్‌పై ఓ యువకుడు మితిమీరిన వేగంతో వస్తూ రామును ఢీకొట్టాడు. దీంతో రాము కాలు విరిగిపోయింది. ప్రమాదానికి కారణమైన యువకుడు బైక్‌ను వదిలేసి అక్కడి నుంచి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు వచ్చి గాయపడిన రామును చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు బైక్‌ను స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు.



మద్యం మత్తులో.. రయ్.. రయ్..

- పెరుగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- ఈ ఏడాది జూలై వరకు 13,278 కేసులు నమోదు
- 293 మందికి జైలు శిక్ష
- రూ.87లక్షల జరిమానా

జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెరిగిపోతున్నాయి. మద్యం మత్తులో వాహనాల నడుపుతూ పట్టుబడుతున్న వారి సంఖ్య రోజు రోజుకో పెరుగుతోంది. పోలీసులు తనిఖీలు విస్తృతం చేసినా మందుబాబులు తగ్గడం లేదు. మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చేసుకున్న ప్రభుత్వం కూడా కఠిన నిబంధనలకు పూనుకోవడం లేదు. వెరసి విలువైన ప్రజల జీవితాలు ప్రమాదాల బారిన పడ్డాయి.

అల్లిపురం(విశాఖ దక్షిణ):

ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక వనరు మద్యం. కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి మద్యం వ్యాపారులు లైసెన్స్‌లు తెచ్చుకుంటున్నారు. వారి వ్యాపారం వారు చేసుకుంటున్నారు. మద్యం ప్రియులు తమ జిహ్వా చాపల్యాన్ని చంపుకోలేక మద్యం గుటకలు వేసేస్తున్నారు. సిటీలో నెలకు సుమారు 3 లక్షల లిక్కరు, 2 లక్షల బీర్లు గటుక్కున గుటకేస్తున్నారు. ఆ మత్తులోనే వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. దీంతో ప్రమాదాల నివారణకు పోలీసులు నడుం బిగించారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకుని, బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు చేస్తున్నారు. దొరికిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. మందు ఎక్కువైతే కోర్టులో హాజరు పరుస్తున్నారు. అక్కడ న్యాయమూర్తులు జైలు, జరిమానా విధిస్తున్నారు. ఇలా ఒకటి, రెండు సార్లు అయితే ఒకే. మూడోసారి దొరికితే లైసెన్స్ సస్పెన్షన్‌లో పెడతారు. ఆ తరువాత కూడా దొరికితే పూర్తిగా లైసెన్స్ పొందేందుకు అర్హత లేకుండా చేసేస్తారు. అయినా మందుబాబులు తగ్గుతున్నారా అంటే అదీలేదు. ప్రభుత్వానికి రెండు చేతులా ఆదాయాన్ని ఆర్జించిపెడుతున్నారు.



గత మూడేళ్లలో కేసుల వివరాలు

కేసులు	2015	2016	2017(జూలై వరకు)
బుక్ అయినవి	17956	19565	13278
జరిమానా వేసినవి	17625	18674	10985
జైలు శిక్ష పడినవి	0	44	296
వసూలైన జరిమానా	1,48,77,300	1,48,69,750	86,73,800



మద్యం తాగి వాహనం నడిపితే..

మద్యం తాగి వాహనం నడిపితే మొదటి సారి అయితే రూ.2వేలు జరిమానా, ఆరు నెలలు వరకు జైలు శిక్ష ఉండేది. రెండోసారి ఆపై ఘటనలకు రూ.3వేలు జరిమానా విధించేవారు. కేంద్రం చేసిన కొత్త చట్టం ప్రకారం తొలిసారి రూ.5వేలు, 50 గంటల సామాజిక సేవ, ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చర్యలు ఉన్నాయి. రెండోసారి ఆపై ఘటనలకు రూ.10వేలు జరిమానా, ఏడాది పాటు లైసెన్స్ సస్పెన్షన్. అదే హెవీ మోటారు వాహనాలు అయితే జరిమానా మొదటిసారి రూ.10వేలు, రెండోసారి రూ.20వేలు, ఆరు నెలల నుంచి ఏడాది పాటు లైసెన్స్ సస్పెన్షన్ కూడా విధించనున్నారు.

ఆల్కహాల్ లెక్కింపు ఇలా..

వాహన చోదకులు రక్తంలో ప్రతి 100 మిల్లీలీటర్లకు ఆల్కహాల్ శాతం 30 ఎంజీ ఉంటే నేరంగా పరిగణిస్తారు. కానీ కొత్త చట్టం ప్రకారం దీన్ని 20 ఎంజీకి తగ్గించారు. విశాఖనగరం, రూరల్ జిల్లాలో పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన మందుబాబులను కోర్టులో ప్రవేశపెడితే తీవ్రతను బట్టి జరిమానా, జైలు శిక్ష విధిస్తున్నారు. ఈ విధంగా ఈ ఏడాది జూలై నెలాఖరు వరకు 13,278 కేసులు నమోదు చేసి, కోర్టులో ప్రవేశపెట్టగా వారిలో 293 మందికి జైలు శిక్ష పడిం ది. 10,985 మంది నుంచి రూ.86,73,800 జరిమానాగా వసూలు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. మద్యం తాగినప్పుడు స్వయంగా వాహనాలు నడపవద్దు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికావద్దు. ఇతరులను ప్రమాదంలో పడేయవద్దు. రాత్రి 9 గంటల నుంచి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోను డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నాం. దొరికిన వారిని కోర్టులో హాజరుపరుస్తాం. కోర్టు అనుమతి మేరకు జరిమానా, శిక్ష ఖరారవుతుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తాం.

– కె.మహేంద్రపాత్రుడు, ట్రాఫిక్ ఏడీసీపీ, విశాఖపట్నం

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన ఓ వాహన చోదకుడికి ఐదు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ ఆరో ప్రత్యేక మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ శుక్రవారం తీర్పు చెప్పారు. నగర ట్రాఫిక్ ఏడీసీపీ కె.మహేంద్రపాత్రుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో వన్‌టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ కె.వెంకటరావు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. ఆ సమయంలో భీమిలీ మండలం ఎగువపేటకు చెందిన వాసుపల్లి పోతురాజు మద్యం తాగి బైక్‌పై వస్తుండగా గుర్తించారు. ఆయనను శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు విచారణ జరిపి ఐదు రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. అదే విధంగా మద్యం తాగి వాహనం నడిపిన మరో 15 మందికి కూడా జరిమానా విధించారు.



జగదాంబ కూడలిలో ప్లకార్డుల ద్వారా అవగాహన కల్పిస్తున్న టూటౌన్ ట్రాఫిక్ పోలీసులు

మృతుడి వివరాలు లభ్యం

ఆరిలోవ(విశాఖ తూర్పు): హనుమంతవాక సమీప ఎల్.వి.కంటి ఆస్పత్రి వద్ద గెడ్డలో మృతి చెందిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. ఈ గెడ్డలో గురువారం ఓ వ్యక్తి మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన వివరాలు తెలియకపోవడంతో ఆరిలోవ పోలీసులు గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేశారు. ఈ మేరకు పత్రికల్లో శుక్రవారం ప్రచురితమైన వార్తను చూసిన మృతుడి బంధువులు గుర్తుపట్టారు. ఆరిలోవ ప్రాంతం రెండో వార్డు పరిధి కైలాసనగర్‌కు చెందిన బమ్మిడి దాలయ్యగా గుర్తించారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలను ఆయన కుమారుడు పోలీసులకు తెలియజేశాడు. దాలయ్య సెంట్రింగ్ పనిచేసేవాడు. మూడు రోజుల క్రితం పని కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని, ఎక్కడికో బయటకు వెళ్లి ఉంటాడని అనుకున్నామని తెలిపాడు. పోస్టుమారం అనంతరం మృతదేహానికి శుక్రవారం అతని కుమారుడికి పోలీసులు అప్పగించారు.

వివాహిత అదృశ్యం

అల్లిపురం(విశాఖ దక్షిణ):

విధులకని వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైన ఘటన మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. సీఐ వెంకటనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మహారాణిపేటకు చెందిన బండబోయిన సురేష్‌కు సంధ్య అనే అమ్మాయితో 2016లో వివాహమైంది. అప్పటి నుంచి వారు మహారాణిపేటలోనే నివాసం ఉంటున్నారు. ఆరు నెలలుగా సంధ్య ప్రేమా హాస్పటల్ దరి గీతా మెస్‌లో పని చేస్తుంది. ఈ నెల 14న మెస్‌కు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆమె భర్త సురేష్ మెస్ వద్దకు వెళ్లి వాకబు చేశారు. సాయంత్రం 4 గంటలకే ఆమె ఇంటికి వెళ్లిపోయిందని చెప్పడంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఫలితం లేదు. దీంతో సురేష్ మహారాణిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిస్తే 94407 96010 ఫోన్ నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.



సంధ్య(ఫైల్)

వేధిస్తున్న యువకుడి అరెస్ట్

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): రెండు నెలలుగా తన స్నేహితురాలికి సెల్‌ఫోన్‌లో అసభ్యకర మెసేజ్‌లు పంపుతూ వేధిస్తున్న యువకుడిని హార్బర్ పోలీస్ స్టేషన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డి.బంగారుపాప ఆధ్వర్యంలో ఎంవీపీ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ముువ్వలవానిపాలెంలో నివాసం ఉంటున్న గేదెల విజయ బాబు(26) తనతో పాటు ఎల్ఎల్‌బీ చదువుతున్న యువతికి రెండు నెలలుగా అసభ్యకరంగా మెసేజ్‌లు పంపుతున్నాడు. ఈ విషయమై విజయబాబు తండ్రి దృష్టికి బాధిత యువతి తీసుకెళ్లింది. అయినా విజయ్‌బాబులో మార్పు రాలేదు. అమ్మాయి ఫొటోలను మార్ఫింగ్ చేసి నగ్నంగా ఉన్న చిత్రాలను ఆమె కుటుంబ సభ్యులకు, తన స్నేహితులకు వాట్సప్ ద్వారా పంపడం మొదలుపెట్టాడు. దీంతో ఆ యువతి ఈ నెల 12న ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మహిళా పోలీసు అధికారితో కేసును దర్యాప్తు చేయించాలన్న బాధితురాలి అభ్యర్థన మేరకు కేసును హార్బర్ పోలీస్ స్టేషన్ ఇన్వెస్టిగేషన్ అధికారి డి.బంగారుపాపకు నగర సీపీ యోగానంద్ అప్పగించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి వేధింపులు నిజమేనన్న ఆధారాలు సేకరించారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసినట్టు డి.బంగారుపాప తెలిపారు.

పూడిక తీత.. అక్రమార్కులకు మేత

- మేలో రూ.8లక్షలతో పనులు ప్రారంభం
- టీడీపీ నేతల అండతో మట్టి అమ్మకాలు



రామన్న చెరువులో పూడిక తీత పనులు

సింహాచలం(పెందుర్తి): అడవివరానికి కూతవేట దూరంలో ఉన్న రామన్న చెరువులో పూడిక తీత పేరిట మట్టి అక్రమ తరలింపు చేస్తున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. తెర వెనక స్థానిక టీడీపీ నేతలు కొందరు ఈ తతంగం నడిపిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలిలో వెళ్తే.. అడవివరం నుంచి శొంఠ్యాంకి వెళ్లే మార్గంలో ఏఎంజీకి సమీపంలో రామన్న చెరువు ఉంది. ఈ చెరువు నీరు అటు లండగరువు, ఇటు విజినిగిరిపాలెం రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. వర్షాధారంపైనే ఈ గ్రామాల్లోని రైతులు పంటలు పండిస్తుంటారు. వర్షా కాలంలో ఈ చెరువులో నీరు పెద్ద ఎత్తున చేరుతుంది. అయితే రామన్న చెరువు 15 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. పెద్ద ఎత్తున పూడిక పేరుకుపోయింది. దీంతో వర్షాలు కురిసినా నీరు నిల్వ ఉండని పరిస్థితి. ఈ ఏడాది మే నెలలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ రూ.8 లక్షల వ్యయంతో చెరువులో పూడిక తీసేందుకు పనులు చేపట్టింది. గత మే 17న పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. అయితే పూడిక తీసిన మట్టిని విక్రయాలు చేస్తున్నట్టు పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. నిబంధనలు ప్రకారం చెరువులో పూడిక తీసిన మట్టిని ఉచితంగా రైతులకు ఇవ్వాలి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా మట్టిని విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది. ఒక్కో లారీ లోడును రూ.1000 నుంచి రూ.1500 విక్రయిస్తూ దండుకుంటున్నారన్న విమర్శలు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి.

సింహాచలం సమీపంలో చేపట్టిన ఓ ప్రైవేట్ నిర్మాణానికి పెద్ద ఎత్తున ఈ మట్టిని తరలిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలూ వినిపిస్తున్నాయి.



రామన్న చెరువులో మట్టిని లారీకి లోడు చేస్తున్న దృశ్యం

మట్టిని ఉచితంగా ఇవ్వాల్సిందే..

రామన్న చెరువులో పూడిక తీసిన మట్టిని విక్రయిస్తున్నట్టు మాకు కూడా ఫిర్యాదులు వచ్చాయి. దీంతో లక్ష రూపాయలు ముందుగానే కాంట్రాకర్ నుంచి వసూలు చేశాం. నీరు–మీరు పథకం కింద అభివృద్ధి పనులకు మట్టిని ఉచితంగా ఇవ్వొచ్చు. అంతేకాని మట్టిని విక్రయిస్తున్నట్టు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– అరుణ, ఏఈ, నీటిపారుదల

పాకశాల రెండో భాగం ప్రారంభోత్సవం నేడు



పాకశాల రెండో భాగం

సింహాచలం(పెందుర్తి): సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి ఆలయ దక్షిణం వైపు నిర్మించిన పాకశాల రెండో భాగాన్ని శనివారం ప్రారంభించనున్నారు. సింహాచల దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు ఈకార్యక్రమంలో పాల్గొంటారని ఈవో కె. రామచంద్రమోహన్ పేర్కొన్నారు.

22,23 తేదీల్లో ఇళ్ల వేలం

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): హౌసింగ్ బోర్డు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీల్లో వేలం పాట నిర్వహిస్తున్నట్లు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.నరసింహమూర్తి తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి హెచ్‌బీకాలనీలోగల సంస్థ కార్యాలయం ప్రాంగణంలో వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. పెందుర్తి దరి కృష్ణరాయపురం, మధురవాడలోని 12 ఎంఐజీ, హెచ్‌ఐజీ ఇళ్లకు వేలం ఉంటుందన్నారు. 625 చదరపు అడుగులు కల్గిన 8 ఎంఐజీలు ఒక్కొదానికి రూ.16లక్షలు విలువ కట్టామన్నారు. ఆసక్తిగల వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

నంద్యాలలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పూజలు

జగదాంబ(విశాఖ దక్షిణ): నంద్యాల ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ గెలుపు కోరుతూ ఆ పార్టీ విశాఖ దక్షిణ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి వద్ద నియోజక వర్గం సమన్వయ కర్త కోలా గురువులు, రాష్ట్ర కార్యదర్శి బొల్లవరపు జాన్‌వెస్లీ కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కుబడి చెల్లించారు. ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ ఎన్నికలు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడంతో చంద్రబాబు విఫలమయ్యారన్నారు. ముఖ్యంగా ఆచరణ సాధ్యంకాని రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ పేరుతో గద్దెనెక్కిన చంద్రబాబు పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. జాన్‌వెస్లీ మట్లాడుతూ టీడీపీ నాయకులంతా నంద్యాల ఓటర్లను మభ్య పెడుతున్నా.. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నంద్యాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. చంద్రబాబు అండ్ కో ఎన్ని జిమ్మిక్కులు చేసినా నంద్యాలలో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. ఈ విజయంతో 2019 ఎన్నికలకు రాజబాటను నిర్మిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ షరీఫ్, సిటీ కార్యదర్శి లండా రమణ, వార్డు ప్రధాన కార్యదర్శిలు ఎ. ఆదివిష్ణు, వి.సుబ్రహ్మణ్యం, యూత్ అధ్యక్షుడు ఎస్‌కే యాసీన్, డి. కృష్ణవేణమ్మ, పి.రమణమ్మ, ఎ.ఎన్.మూర్తి, సుబ్బిరెడ్డి, మాలిబాబు తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరికాయలు కొడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జీవీఎంసీ ఎన్నికలు తక్షణం నిర్వహించాలి

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): జీవీఎంసీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం నగర కార్యదర్శి బి.గంగారావు, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యురాలు బి.పద్మ కోరారు. ఈ మేరకు శుక్రవారం జీవీఎంసీ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదున్నరేళ్లుగా జీవీఎంసీకి ఎన్నికలు జరపకుండా ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోందని, ఇది 73, 74 రాజ్యాంగ సవరణకి విరుద్ధమన్నారు. జీవీఎంసీలో భీమిలి, అనకాపల్లి మున్సిపాలిటీల విలీనంపై హైకోర్టులో కేసులు ఉన్నాయని, ఈ కేసులు పరిష్కారం కాకుండానే రాష్ట్ర ప్రభుత్వం విలీన ప్రాంతాలను కూడా కలిపి జీవీఎంసీకి వార్డుల సంఖ్యను నిర్ణయిస్తూ జీవో 311ను విడుదల చేసిందన్నారు. ఈ చర్యవల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. జీవోలో పేర్కొన్న విధంగా చూస్తే భీమునిపట్నానికి మిగిలిన జీవీఎంసీ ప్రాంతానికి కనెక్టవిటీ కూడా లేదన్నారు. దీనికి పరిష్కారం కొన్ని గ్రామాలను విలీనం చేస్తే ఇంకో సమస్య ఏర్పడి మరికొన్నేళ్లు ఎన్నికలు జరగకుండా పోయే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి, భీమునిపట్నం మున్సిపాల్టీలతో పాటు మరో 5 పంచాయతీలు విలీనం నుంచి తొలగించి 2012 ఫిబ్రవరి 25న ఉన్న పాత జీవీఎంసీకే ఎన్నికలు నిర్వహించే చర్యలు చేపట్టడమే పరిష్కారంగా కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు.



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం కార్యవర్గ సభ్యులు

ఆక్రమణల కంచె తొలగింది

- రూ.4 కోట్ల విలువైన భూమి స్వాధీనం
- సిట్‌కు అందిన ఫిర్యాదుతో విచారణ



స్థలాన్ని పరిరక్షిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

సాగర్‌నగర్(విశాఖ తూర్పు): కబ్జాకు గురైన సుమారు రూ.4కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 2000 గజాల్లో కంచెవేసి ఆక్రమించినట్లు స్థానికులు సిట్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశాలతో విచారణ చేసిన అధికారులు ఆక్రమిత పార్కు స్థలాన్ని పరిరక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ముసలయ్యపాలెం ఆర్టీవో ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేవుట్ ఎల్‌పీ నం. 10/2000లో 2000గజాల్లో ఓ పార్కు ఉంది. దీనిని గతంలో సర్వే నం. 124లోని 6ఎ, 7, 8 సబ్‌డివిజన్ల పరిధిలోని పార్కు స్థలంగా జీవీఎంసీ, వుడా గుర్తించింది. అయితే ఈ స్థలంపై కన్నుపడిన సొసైటీకి చెందిన కొందరు పెద్దలు ఆ స్థలాన్ని కాజేయడానికి నకిలీ పత్రాలు సృష్టించారు. పార్కు స్థలం చుట్టూ పునాది తీసి ప్రహరీ నిర్మించారు. అంతటితో ఆగకుండా పక్కన ఉన్న మరికొంత స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించారు దీంతో స్థానిక శ్రీకృష్ణసాయి యువజన సేవా సంఘం సభ్యులు సిట్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించారు. తక్షణమే ఈ స్థలాన్ని సర్వే చేసి, పరిరక్షించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఆక్రమణకు గురైన స్థలంలో జీవీఎంసీ సిబ్బంది పొక్లయిన్ ద్వారా తుప్పలు, డొంకలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. చుట్టూ ప్రహరీ నిర్మించే పని మొదలు పెట్టారు.

ఇనాందారుడికి.. లేని హక్కును కల్పించారు

- హౌస్ కమిటీ పట్టాల్లో షరతులతో ఇది స్పష్టం
- 24 నుంచి గాజువాకలో పాదయాత్ర
- సీపీఐ జిల్లా కార్యదర్శి స్టాలిన్ వెల్లడి



మాట్లాడుతున్న స్టాలిన్

గాజువాక:

ముఖ్యమంత్రి చంద్రబాబు గాజువాక హౌస్ కమిటీ భూములపై ఇనాందారుడికి లేని హక్కును కల్పిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.జె.స్టాలిన్ ఆరోపించారు. హైకోర్టులో నడుస్తున్న కేసు తీర్పునకు లోబడి హౌస్ కమిటీ క్రమబద్ధీకరణ పట్టా ఉంటుందనే నిబంధనతో ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. గాజువాకలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టాల్లో షరతులను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 24 నుంచి గాజువాకలో పాదయాత్ర, 28న గాజువాక తహసీల్దార్ కార్యాలయం వద్ద భారీ ధర్నాను నిర్వహిస్తామని తెలిపారు. గాజువాకలోని 350 ఎకరాల ఇనాం భూముల్లో తమకు 1/3వ వంతుగా 115 ఎకరాలపై హక్కు ఉంటుందంటూ ఇనాందారుడి కుటుంబం హైకోర్టులో 6639/2003 కేసును నడిపిస్తోందన్నారు. 900 ఎకరాల పరిధిలో ఉన్న హౌస్ కమిటీ భూముల్లో జారీ చేసిన 5,500 క్రమబద్ధీకరణ పట్టాలపై కోర్టు కేసు ఉందని పొందుపర్చడం ఇనాందారుడికి లేనిహక్కును కల్పించినట్టు కాదా అని ప్రశ్నించారు. పట్టాకు సర్వ హక్కులూ ఉండాలని గతంలో శాసనసభా కమిటీ ప్రతిపాదించగా, ఐదేళ్ల వరకు ఆస్తి బదలాయించుకోవడానికి గాని, బ్యాంకు రుణం పొందడానికి గాని, విక్రయించుకోవడానికిగాని అవకాశం లేకుండా 301 జీవోలో నిబంధన విధించారన్నారు. నిర్దేశించిన రేట్లను కట్టించుకొని ఖాళీ స్థలాలను కూడా క్రమబద్ధీకరించాలని శాసన సభా కమిటీ చెప్పిందని, ప్రభుత్వం మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. హౌస్ కమిటీ బాధితులకు న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు డి.మార్కండేయులు, బి.వెంకటరావు, టి.సాంబమూర్తి, జి.రాంబాబు, ఎల్లేటి శ్రీనివాస్, ఎ.విష్ణుమూర్తి, కె.పోలారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ: కొమ్మాదిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ, చార్జింగ్ పనులు కారణంగా శనివారం మధురవాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ నాగేశ్వరరావు చెప్పారు. ఈ కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మధురవాడ, మారికవలస, కొమ్మాది, సాయిరాంకాలనీ, బక్కన్నపాలెం, సాయిప్రియగార్డెన్స్ లేఅవుట్, హౌసింగ్ బోర్డు కాలనీ, కొమ్మాది జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలకు సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

విగ్రహ ప్రతిష్ఠ నేడు

తగరపువలస: చిట్టివలస జూట్‌మిల్లు రామాలయం ముందు ఏర్పాటు చేసిన 24 అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠ కార్యక్రమాలు శనివారం ఉదయం నుంచి నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకుడు ఆకెళ్ల నరసింహశర్మ తెలిపారు. రూ.12లక్షలతో నిర్మించిన ఈ విగ్రహం వద్ద ఉదయం నుంచి హోమం, ప్రతిష్టాకార్యక్రమాలతో పాటు స్వామికి అభిషేకాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 5వేల మందికి అన్నప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు.

ఆశల సాగు



వెంకటాపురంలో దమ్ము పడుతున్న ట్రాక్టర్



కుసులువాడలో నాట్లు వేయడానికి సిద్ధం చేసిన దమ్ముమడి

- ఆలస్యమైనా నాట్లకు సిద్ధమైన అన్నదాత
- వర్షాలు కురవడంతో బిజీబిజీ

ఆనందపురం :

అన్నదాతలో వరిసాగుపై ఆశలు చావలేదు. ఇన్నాళ్లు ముఖం చాటేసిన వరుణుడు రెండు రోజులుగా వర్షించడంతో నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. వరి నారుమళ్లు సగం వరకు ఎండిపోయినా దమ్ము చేస్తున్నారు. మండలంలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 920 హెక్టార్లు కాగా బోరు బావులు అందుబాటులో ఉన్న బోని తదితర గ్రామాల్లో 125 హెక్టార్లు వరకు మాత్రమే నాట్లు పడ్డాయి. వర్షాలు లేక పోవడంతో నారుమడులను కాపాడుకోవడానికే రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఈ దశలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు పొలాలకు దమ్ము పట్టి నాట్లుకు సిద్ధం చేస్తున్నారు. నారుమడుల్లో ఉన్న కలుపు మొక్కలు తొలగిస్తున్నారు. కుసులు వాడ, వెంకటాపురం, గొట్టిపల్లి, పొడుగుపాలెం, ముకుందపురం తదితర గ్రామాల్లో అక్కడక్కడ వరి నాట్లు వేయడానికి సన్నద్ధమవుతున్నారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు.



కుసులువాడలో వరి నాట్లు వేస్తున్న మహిళలు

రామాద్రిలో సామూహిక కుంకుమ పూజలు

కొమ్మాది(రామాద్రి): కె.నగరపాలెం పంచాయతీ మంగమారిపేట హంసవన పుణ్యక్షేత్రం రామాద్రిలో నాలుగో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కదంబవనవాసిని అమ్మవారి ఆలయం వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయం ప్రధాన అర్చకుడు కె. సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో తెల్లవారుజామున అమ్మవారిని మహాలక్ష్మిదేవిగా అలంకరించి విశేష పూజలు జరిపించారు. ఉదయం 10 గంటలకు సామూహిక కుంకుమ పూజ, ప్రసాద వితరణ జరిగింది. వందలాది మంది మహిళలు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.



కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

22న పీఎఫ్ కమిషనర్‌తో ట్రస్ట్ కమిటీ భేటీ

తగరపువలస: చిట్టివలస జూట్‌మిల్లు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఈ నెల 22న నగరంలోని పీఎఫ్ కమిషనర్‌ను కలిసి కార్మికుల సమస్యలపై చర్చిం చనున్నట్టు ఇంటక్ అధ్యక్షుడు కాకర్లపూ డి వరహాలరాజు తెలిపారు. శుక్రవారం జూట్‌మిల్లు కల్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పీఎఫ్ అందని కార్మికుల జాబితాను 20న మిల్లు ప్రతినిధి ఎం.కాళిదాసు తమకు ఇవ్వనున్నట్టు తెలిపారు. కమిషనర్‌తో భేటీ తర్వాత కార్మికులకు పీఎఫ్ ఎప్పుడు చెల్లిస్తారో తెలియజేస్తామన్నారు. సమావేశంలో ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు చిల్ల వెంకటరమణ, జీరు వెంకటరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, అల్లు బాబూరావు, నాగోతు అప్పలరాజు, కొండపు ఈశ్వరరావు, నరవ రామారావు, సాడి సూరిబాబు, గొండేల అప్పారావు, ఎం.బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన మిల్లు ఐక్యకార్యాచరణ కమిటీ సభ్యులు

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

భీమునిపట్నం:

భీమిలి బీచ్‌రోడ్డు సమీపంలోని కాపులుప్పాడలో ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉండడంతో అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రామాలయం వద్ద ఆర్నెళ్ల కిందట హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడానికి అధికారులు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో అందరూ లైట్లు వస్తాయని ఆనందపడ్డారు. అది నెరవేకపోగా సమస్యగా మారింది. ఈ స్తంభాన్ని పటిష్టంగా ఏర్పాటు చేయకపోవడంతో ఏక్షణంలోనైనా పడిపోయే పరిస్థితిలో ఉంది. దీన్ని సరిచేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ లైట్లు ఏర్పాటు చేయకపోయినా స్తంభాన్ని సరిచేయించాలని కోరుతున్నారు.



రామాలయం వద్ద ఉన్న విద్యుత్ స్తంభం

'మొక్కలు పీకేయడం అన్యాయం'

పద్మనాభం: మండలంలోని కృష్ణాపురంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన భూముల్లో దళితులు వేసుకున్న మొక్కలను పీకేయడం అన్యాయమని పద్మనాభం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ములపర్తి పైడిరాజు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 11 మంది దళితులకు 1999లో రెవెన్యూ అధికారులు ఎల్‌పీసీలు ఇచ్చారని తెలిపారు. భూమిలో దళితులు వేసుకున్న మొక్కలను గ్రామ పెత్తందారులు కొంత మంది రాత్రి వేళల్లో పీకేశారని ఆరోపించారు. ఇటీవల కృష్ణాపురం వచ్చిన జాయింట్ కలెక్టర్‌కు దళితులు ఈ సమస్య గురించి విన్నవించారన్నారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తహసీల్దార్ 40 రోజులు సెలవు పెట్టి వెళ్లి పోయారని తెలిపారు. దళితులు మళ్లీ ఇప్పుడు అప్పులు చేసి వేసిన మొక్కలను శుక్రవారం రెవెన్యూ సిబ్బంది పీకేశారని ఆయన ఆరోపించారు. దీనిపై ఇన్‌చార్జి తహసీల్దార్ రమేష్‌బాబును వివరణ కోరగా 18 ఏళ్ల కిందట ఇచ్చిన ఎల్‌పీసీ భూములను ఇంత వరకు సాగు చేయలేదన్నారు. భూములను ఖాళీగా ఉంచితే ఎల్‌పీసీలు రద్దు అవుతాయన్నారు.

ఉద్యోగాలకు 25 మంది ఎంపిక

ఆనందపురం : గుడిలోవలో ఉన్న ఏ క్యూజే పీజీ కళాశాలలో శుక్రవారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 25 మంది ఎంపికైనట్టు కళాశా ల డైరెక్టర్ డాక్టర్ పి.సుధారాణి చెప్పారు. సీజేఎస్ ఐటీ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ సంస్థ ఇంటర్వ్యూలు నిర్వహించిందన్నారు. సీజేఎస్ సంస్థ ప్రతినిధి కె.పవన్ కుమార్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన స్కిల్స్ అభ్యర్థుల్లో పెంపొందించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి జి.జోషి, డిపార్ట్‌మెంట్ హెడ్ ఆర్.శాంతిరాజు, తదితరులు పాల్గొన్నారు.



క్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులు

పుడమి తల్లికి పచ్చని చీర

కొమ్మాది (కాపులుప్పాడ): భీమిలి రూరల్ మండలం కాపులుప్పాడ రహదారి వెంబడి పచ్చని పొలాలు... పైరుగాలుల సవ్వడితో పుడమి తల్లి పచ్చని చీర కట్టిందా అన్నట్టుగా కనిపిస్తుంది. కె.నగరపాలెం నుంచి కాపులుప్పాడకు రహదారి వెంబ డి వెళ్లే వారికి పంట పొలల్లో వరి పైరు పచ్చని కవచంలా దర్శనమిస్తున్నాయి. ఒక వైపు చెరువు నీటితో కళకళలాడుతూ మరో వైపు పచ్చని పొలాలు మధ్య ప్రయాణించే వారికి మంచి ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది ఇక్కడ పకృతి. రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తుండటంతో వరి పైరు ఆహ్లాదంగా దర్శనమిస్తున్నాయి.



కాపులుప్పాడ రహదారి వెంబడి పచ్చ తోరణంలా వరి పైరు

మొబైల్ బ్యాంకింగ్‌తో లాభాలు

ఆనందపురం: ఖాతాదారులు మొబైల్ బ్యాంకింగ్ సేవలు వినియోగించుకుం టే ఎన్నో లాభాలు ఉన్నాయని ఆనందపురం ఆంధ్రాబ్యాం క్ మేనేజరు చంద్ర మౌళీశ్వరరావు చెప్పారు. చందకలో శుక్రవారం బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర మౌళీశ్వర రావు మాట్లాడుతూ మొబైల్ బ్యాంకింగ్‌పై పూర్తి అవగాహన పెంచుకుంటే బ్యాంకుకు రాకుండానే చాలా కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఏటీఎంలు, ఇంటర్నెట్ వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసరు హారిక, తదితరులు పాల్గొన్నారు.



లావాదేవీలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

ఉపాధి రిజిస్టర్ల పరిశీలన

పద్మనాభం: పద్మనాభం ఉపాధి హామీ పథకం రిజిస్టర్లను డ్వామా విజిలెన్సు అధికారి జి. చంద్రకళ శుక్రవారం పరిశీలించారు. ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఈమె గ్రీవెన్సు రిజిస్టర్‌తో పాటు ఏడు రకాల రిజిస్టర్లను పరిశీలించారు. త్వరలో జాతీయ స్థాయి ఆడిటర్లు ఈ వీటిని పరిశీలించనున్నారు.ఈ నేపథ్యంలో అప్రమత్తం చేయడానికి విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు.



రిజిస్టర్ల పరిశీలిస్తున్న అధికారి చంద్రకళ

Services

BUSINESS OFFER



■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1457]

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో ఛార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856312]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మిగాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

CATERING SERVICES

■ దేవా ఈవెంట్స్ మీ వివాహాది శుభకార్యములకు ఇందుపల్లి వారిచే రుచికరంగా వంట/కేటరింగ్ చేయబడును. M.V.P. కాలనీ. ఫోన్ : 94411 64422 [V-2132]

ASTROLOGY



■ శ్రీసాయిదుర్గ జ్యోతిష్యం. మీ ఎటువంటి సమస్యలకైనా 21 రోజుల్లో పరిష్కారం చూపబడును. స్త్రీ. పురుష వశీకరణ 100%. S.R.షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్తగాజువాక. ఫోన్: 77022 01190. [V-596887]

OLDAGE HOME

■ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 596760]

T.V. REPAIR



■ 80085 66874, VS ఎలక్ట్రానిక్స్: మీ TV రిపేరా? అదే రోజు మీ ఇంటి వద్దనే Ex.Engg చే అన్ని కంపెనీల TV, LCD, LED, వాషింగ్ మిషన్స్, A/c గ॥లో స్పాట్ రిపేరు. (25సం॥ల సంస్థ) ఛార్జ్ 40/- 5సం॥ల వారంటీ. [V- 596929]

COMPUTER SERVICES

■ ROYAL TECHNOLOGIES
Desktop's, Laptop's and printer's service at your door step's and AMC's also. minimum charge 150. ✆ 85007 90409, 94918 88151 [V- 596959]

WEIGHT LOSS



■ 5వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14247]

AYURVEDIC



■ దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్కి ప్రత్యేకం. 7794009622. [H-693383]

Real Estate

PLOT FOR SALE



■ 1 రూపాయితో సొంత ఇంటి కల సాకారం హైవేకి సమీపంలో తగరపువలస, రఘు కాలేజి ఎదురుగా, ఉడా LP ప్లాట్స్ కలవు. Req : AGMs, GMs ✆ 89191 67577 [V-596917]

■ 138 sq yds S/F 31'x40' very Nr. to BRTS Road, Pendurthi & Kothavalasa Nr.Rly Station. vasanthavihar 2 BHK 2 Flats side by side 740 sft S/F for sale. Phone: 94251 32665, 87909 65157 [V- 596807]

■ విశాఖలో ఉడా ప్లాట్లు హైవేని ఆనుకొని పెందుర్తి, ఆనందపురం, భోగాపురం, పైడిభీమవరం, శ్రీకాకుళం & లంకెలపాలెం దగ్గర స్పాట్ రిజిస్ట్రేషన్/వాయిదాలలో & బ్యాంక్ లోన్తో అమ్మకం. శ్రీదివ్య : 99491 29054 [V-29054]

■ VUDA PLOTS సిటీకి చేరువలో చక్కటి డెవలప్మెంట్స్తో LP నెం. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్తో అమ్మకం. బ్యాంక్లోన్ సదుపాయం కలదు. ఫోన్: 89414 12727, 77939 98333 [V- 8333]

■ Vadlapudi : 267 sq.yds W/F Tirumalanagar Lay-out (Road Soola) Lowest Price & R.Tallavalasa 1 KM Highway 200 s.y. for sale (Direct Parties Only). ✆ 95429 23234 [V-1005]

■ ఫ్లాష్... ఫ్లాష్... 2 లక్షలకే 100 గ॥లు. అనకాపల్లికి 7 K.M. గంధవరం వద్ద 33', 25' రోడ్స్తో ల్యాండ్ కన్వర్షన్ ప్లాట్స్. * 6 లేన్స్ హైవేకి 3 K.M. కోడూరులో @ 2500 నో బ్రోకర్స్. ✆ 70132 67963 [V- 1035]

■ విజయవాడ బెంజి సర్కిల్కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్రోడ్, ఇన్నర్ రింగ్రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 99486 43388 [B-432]

■ బృందావన్ వ్యాలీ PHASE-1, L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో అధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C:9985656368, 8500120861, 7285910047 [S- 615880]

FLAT FOR SALE



■ Ready to Occupy 950 sft. New Delux 2 B/R FLAT (E/F) Lakshmi Narasimha Theatre back side Bapujinagar, 104 area. 2 wheeler parkg. Ph: 99482 42657, 79893 51031 [V-596927]

■ 750 sft 2 BHK N/F 100% Vasthu very near to BRTS Road Baaji Junction. Phone : 98859 82935, 92466 66748 [V- 596806]

■ 1055 sft 2 BHK 5th Floor E/F 100% Vastu, Granaid Flooring, car parking, next to cmr function hall, Venkojipalem highway. No brokers. Ph : 99499 63177 [V-603742]

■ New Car + New Flat = 25 Laks in Home Loan Mela @ Kanithi Road, Gajuwaka. 100% Bank Loan. Cont : 97034 00045 [V- 4267]

■ 1375 sq.ft. 2 BHK, North East Entrance, SF 2i Flat for sale. at 'Anand Castle', Bakkannapalem, Madhurawada, cont : 98481 73075, 98665 22885 [V-687]

■ DS-MAX, 2 BHK Ready to occupy Flats for Sale @ Rs. 25 lacs at Sheshadrinagar, Near Vepagunta Junction. Call: 99890-13957 / 70139-02831. [QA-9181]

HOUSE FOR SALE



■ సింహాచలం, SR పురం, శ్రీ మిత్ర టౌన్షిప్లో 90 గజాల E/F ఇల్లు అమ్మకానికి కలదు. ఫోన్ : 97035 59964, 81213 49873 [V- 3505]

■ 126 గ॥ఙా॥ ఇండివిడ్యూవల్ E/F (2B/R) 2 ఫ్లోర్స్ బిల్డింగ్ పులగానిపాలెం రోడ్డు దుర్గానగర్ గుడి దగ్గర కలదు. పెందుర్తి సాధుమఠం వద్ద 676గ॥ కలదు.సంప్ర:8121562513, 9299998924 [C- 617216]

LEASE/RENT

■ 360 sq yds indp. Bungalow, 2 stored building, 2 car parking, fully furnished as per vaastu. Nr. Subba Laxmi Kalyana Mandapam, Rly. New colony. Suitable office cum Residence. ✆ 98661 73879, 89853 67855 [V-3862]

■ NAD జంక్షన్ మెయిన్ రోడ్డు శ్రీ చైతన్య కాలేజీ రోడ్డు 1st బిల్డింగ్ లో టైల్స్,సీలింగ్, తో షాపు అద్దెన్ లక్ష. అద్దె 8 వేలు అద్దెకు లేదా డబ్బుపై ఇవ్వబడును. సంప్ర: 9866165381 [C-617236]

BUILDING FOR RENT/LEASE

■ శ్రీకాకుళం చిన్నబరాటం రోడ్డులో కళానికేతన్ ప్రక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/షోరూం/షాపులకు అనువైనది. అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సెల్: 9642518569, 8328088043 [S - 615825]

TO-LET

■ Commercial space Ground Floor 4360 sft (2335+2025) for Banks/Offices/Godown at Yandada. NH-5 Facing Nr. Petrol Bunk. Ph : 92909 51370 [V-596928]

Wanted

■ సంపాదనే ధ్యేయంగా కృషి, పట్టుదలతో మీకు నచ్చిన చోట నుండి ప్రముఖ ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేయుటకు కావలెను. నెలకు 20 వేల నుండి 50 వేల వరకు సంపాదన అవకాశం. పార్ట్/ఫుల్టైం. ఫోన్ : 70958 17777 [V- 596926]

■ మధురవాడ, ఉప్పాడ, న్యూ కాలనీ, RTC కాంప్లెక్స్ వద్దకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సీతమ్మధార వద్ద స్కూల్ బస్ కొరకు డ్రైవర్స్ కావలెను. Con: 83414 00777, 83093 64893 [V- 611568]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, ఫీల్డ్ మార్కెటింగ్ ఆఫీసర్స్ కావలెను. ఫోన్ : 0891-2514758, 92481 11681, 92481 11689. [V- 603640]

■ ఎలక్ట్రీషియన్స్ మరియు ప్లంబర్స్ విశాఖపట్నంలో పనిచేయుటకు డైలీ పేమెంట్పై కావలెను. Qlf : ITI. సంప్రదించండి : 81216 15914 [V- 596933]

■ డ్రైవర్స్ కావలెను. బ్యాడ్జ్ కలిగి OBERలో పనిచేయటానికి కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఫోన్ : 80747 05725/99513 07446 [V- 596808]

■ కొత్తగా ప్రారంభించబడిన బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు అనుభవం గల బ్యూటీషియన్ కావలెను. సంప్ర : రామాటాకీస్ జంక్షన్ ఫోన్ : 89853 08085/79975 78678 [V - 1456]

■ ప్రముఖ DS-Max కం॥లో (15,000 - 20,000) 180 మంది యువకులు వెంటనే నియామకం. అ: MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ: 26 సం॥లోపు. ✆ 73962 84477, 0891- 6569111 [V- 354]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ కొరకు అనుభవం కలిగిన టెలీకాలర్స్ మరియు సేల్స్ కో-ఆర్డినేటర్ కావలెను. ఫిక్స్డ్ జీతం + ఇన్సెంటివ్స్. ఫోన్ : 96667 22233 [V - 689]

■ Medical Coding Med lines provides Training with 100% Placement guidance in just 45 days. Contact: 6646606, 98664 44667. www.medlines.in [V- 357]

■ రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిన సంస్థ నందు రికార్డ్ వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. జీతం : 9000/- సంప్ర : 78934 96089. [P-856313]

ఉద్యోగ అవకాశాలు

■ వైజాగ్ సిటీలో గల మా ఆఫీస్లో పర్మినెంటుగా వర్క్ చేయుటకు యువకులు కావలెను. Qlf: 10th, ఇంటర్, డిగ్రీ. Age: 30 సం॥లోపు. సాలరీ + బస్పాస్ + ఫ్రీ రూం కలదు. ✆ 70935 59029 [V- 5601]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



వెంకన్న ఆలయంలో లక్ష్మీదేవికి కుంకుమార్చన

శ్రావణలక్ష్మి శోభ

సిరుల తల్లిగా..సౌభాగ్య ప్రదాయినిగా..మంగళగౌరిగా కొలిచే శ్రీ మహాలక్ష్మికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం ఆఖరి శుక్రవారం కావడంతో అమ్మవార్ల ఆలయాలు లక్ష్మీకళతో విరాజిల్లాయి. సింహగిరి 1300మందికి పైగా హాజరైన మహిళలతో 'సిరి శోభ'ను సంతరించుకోగా.. వెండిచీరలో మెరిసిన కన్యక ఆలయంలో 300మంది భక్తులు కుంకుమార్చనలో పాల్గొన్నారు. కనకమహాలక్ష్మి ఆలయంలో శ్రీలక్ష్మీపూజ చేశారు. కొమ్మాదిలోని అష్టలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో మహాలక్ష్మీ దేవిని 132 పట్టుచీరలతో అర్చించారు.

కనకమ్మ ఆలయంలో శ్రీలక్ష్మీపూజ



డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): కనకమహాలక్ష్మి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణ లక్ష్మి పూజలు శుక్రవారానికి 26వ రోజుకు చేరాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన శ్రీలక్ష్మీపూజలో 484మంది ఉభయదాతలు పాల్గొనా పోస్టు ద్వారా వచ్చిన 60మంది భక్తుల పేరిట పూజలు చేసి ప్రసాదాలు పంపారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన క్షీరాభిషేక సేవలో 25మంది ఉభయదాతలు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు


దేవాదాయ శాఖ, కనకమహాలక్ష్మి దేవస్థానం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో సుమారు 200 మంది గృహిణులు పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి ప్రసాదం అందజేశారు.



కనకమహాలక్ష్మి ఆలయంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

మహాలక్ష్మికి వస్త్రార్చన

132 పట్టుచీరల సమర్పణ



కొమ్మాది(భీమిలి): శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని శ్రీ మహాలక్ష్మీదేవికి వస్త్రార్చన చేశారు. కొమ్మాదిలోని అన్నంరాజు లేఅవుట్‌లోని అష్టలక్ష్మి ఆలయంలో ఆలయ ధర్మకర్తలు అన్నరాజు సత్యనారాయణమూర్తి, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో మహాలక్ష్మి దేవికి వివిధ వర్ణాలలోని 132 పట్టుచీరలతో అర్చన నిర్వహించారు. వీటితో పాటు శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారికి వజ్ర కవచధారణ చేశారు. ఆలయంలో ఉన్న అష్టలక్ష్ములను విశేషంగా అలంకరించారు. దీపాలంకరణలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింహగిరికి సిరి కాంతులు

వరలక్ష్మీవ్రతాలకు హాజరైన 1305మంది మహిళలు



వేదికపై లక్ష్మీదేవికి పూజను నిర్వహిస్తున్న పండితులు

సింహాచలం(పెందుర్తి): సింహగిరిపై నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో 1305మంది పాల్గొన్నారు. ఆఖరి శుక్రవారం కావడంతో వ్రతాలకు అధికసంఖ్యలో మహిళలు హాజరవుతారని అంచనా వేసిన అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. సింహగిరిపై ఉన్న నృసింహ మండపంలో ఉదయం 9 గంటల నుంచి రెండు బ్యాచ్‌లలో ఈ పూజలు చేయించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై లక్ష్మీదేవి, నృసింహస్వామి చిత్రపటాలు ఉంచారు. మండపంలోని మహిళలతో వేదపాఠశాల పండితులు వ్రతాన్ని చేయించారు. పూజలో పాల్గొన్నవారికి దేవస్థానం ఉచితంగా పూజాసామగ్రి, ప్రసాదం, రవికెలు, రాగిమాడ అందజేసింది. నిత్యాన్నదానపథకంలో భోజనాలు ఏర్పాటు చేసింది. కొండదిగువ నుంచి సింహగిరిపైకి దేవస్థానం బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఏఈవోలు ప్రసాద్, సత్యవతి, సూపరింటెండెంట్లు రమణ, అన్నపూర్ణ, పద్మజ ఏర్పాట్లు పర్యవేక్షించారు.



వరలక్ష్మీదేవి వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

సింహవల్లీ తాయారుకు లక్ష కుంకుమార్చన

సింహాచలం(పెందుర్తి):

సింహగిరిపై సింహవల్లీ తాయారు అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేశారు. ఆలయ బేడా మండపంలో ఉన్న అమ్మవరి సన్నిధిలో ఈ పూజ చేశారు. పది ఆవృతులతో పదిమంది అర్చకులు లక్ష నామాలు పఠిస్తూ కుంకుమార్చన చేశారు. భక్తులకు అమ్మవారి కుంకుమ, ప్రసాదం అందజేశారు. సాయంత్రం చతుర్భుజ తాయారు అమ్మవారికి, సువర్ణ అమ్మవారికి ఆలయ బేడా మండపంలో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం సింహవల్లి తాయారుకు సహస్ర నామార్చన చేశారు.



అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న అర్చకులు

వెంకన్న ఆలయంలో లక్ష్మీదేవికి కుంకుమార్చన

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీదేవికి కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని శోభాయమానంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలోని కల్యాణమండపంలో అధిష్టింపజేసి కుంకుమార్చన చేశారు.



కన్యకాపరమేశ్వరి ఆలయంలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

రజత శోభిత



పాత పోస్టాఫీసు (విశాఖ దక్షిణ): వన్‌టౌన్ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు వెండిచీరలో దర్శనమిచ్చారు. పూల మాలలతో, స్వర్ణాభరణాలతో దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న అమ్మవారిని వందల సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం క్షీరాభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించిన అనంతరం 10.30 నుంచి 11.30 గంటల వరకు శ్రీచక్రసహిత పూజలు చేశారు. సుమారు 300మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు.



కనకమహాలక్ష్మి ఆలయంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ప్రారంభిస్తున్న ఈవో జ్యోతిమాధవి





గణపయ్యా.. ఎన్నెన్ని రూపాలయ్యా



గణనాథుడు పూజలందుకోవడానికి సిద్ధమయ్యాడు. వివిధ రూపాల్లో రంగులద్దుకుంటున్నాడు. రోడ్డు ప్రక్కల పెద్ద పెద్ద విగ్రహాలు చూపరులను ఆకర్షిస్తున్నాయి. ఈ నెల 25వ తేదీన వినాయక చవితిని నగర ప్రజలు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

– ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం




ఓ విద్యార్థి క్రియేటివ్ థాట్

విశాఖ పోలీసు లోగో రూపకర్త కె.క్రాంతి స్వరూప్



విశాఖ పోలీస్ అంటే ఒక మార్కు ఉండాలని పోలీస్ కమిషనర్ టి.యోగానంద్ ఆలోచనలకు ఓ మదిలో ఆలోచన రేకెత్తించింది. దీనిపై సమగ్ర సర్వే చేపట్టి ఒక రూపాన్ని కల్పించి కమిషనర్ చేతుల మీదుగా రూ.20వేలు రివార్డు చేజిక్కించుకున్నాడు. తాను రూపొందించిన పోలీస్ లోగో విశాఖలో ప్రతి పోలీస్ ధరించటంఎంతో ఆనందంగా ఉందని క్రాంతి స్వరూప్ చెబుతున్నాడు. లోగో రూపకల్పన లో తన తండ్రి శ్రీనివాసరావు సలహాలు తీసుకోవటం కూడా తనకు సహకరించిందని తెలిపాడు. ప్రస్తుతం క్రాంతి స్వరూప్ హైదరాబాద్‌లో నారాయణ ఐఏఎస్ అకాడమీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ సందర్భంగా సాక్షితో స్వరూప్ మాట్లాడాడు. ఆ వివరాలు...

- అల్లిపురం(విశాఖ దక్షిణ)

విశాఖ పోలీస్ అంటే గుర్తుకొచ్చే విధంగా లోగోలో డాల్ఫిన్ నోస్, లైట్ హౌస్‌ను ఎంచుకోవటం జరిగింది. ఇది విశాఖకు ఒక మార్కు. ప్రపంచ దేశాల్లో డాల్ఫిన్ నోస్‌కు ఆ గుర్తింపు ఉంది. అందువల్లే దానిని ఎంచుకున్నా..

విజన్ : విశాఖ పోలీస్‌కు ముందు చూపు ఎక్కువ అని తెలియజేసేందుకు విజన్ ఎంచుకున్నా.

స్నేహ భావం : ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహసంబంధాలుండాలన్న ఉద్దేశంతో లోగోలో షేక్‌హ్యాండ్ సింబర్ వాడా.

సమానత్వం : కులమతాలకు అతీతంగా పోలీసు సేవలు సమానంగా ఉండాలనే ఉద్దేశంతో త్రాసు గుర్తును ఎంచుకున్నా.

ఆకుపచ్చ రంగు : నమ్మకానికి గుర్తుగా ఆకుపచ్చ రంగు ఎంచుకున్నాను.

ఖాకీ రంగు : హుందాతనానికి గుర్తుగా ఖాకీ రంగు ఎంచుకున్నా.


నలుపు రంగు : భద్రతకు భరోసా ఈ రంగు. ప్రజల ఆస్తులకు నిత్యం కాపలా కాస్తు, ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించటం.

ఫొటో.. ఎన్నో భావాలు
మరెన్నో అనుభూతులు
సరదాలు..సరసాలు
బాల్యంలో చిరునవ్వులు
వృద్ధాప్యంలో బోసినవ్వులు
ప్రేమకావ్యాలు..ముద్దాముచ్చట్లు
పరహరాణాల పడుచు అందాలు
నూనూగు మీసాల చిలిపితనాలు
కష్టాలు..కన్నీళ్లు
నిన్ను నిన్నులా చూపించే
ప్రియ నేస్తాం
ఇవన్నీ జస్ట్ వన్‌క్లిక్..
ఆ క్లిక్‌లో ఎన్నెన్ని కిక్‌లో..
మనం మరణించినా
ఫొటో మాత్రం సజీవం

ఆ ఛాయాచిత్రానికి నేడు హ్యాపీ



నాలుకపై హారతి : ఓ ఉత్సవంలో కళాకారుడిలా...



ప్రతి

- ఫొటోగ్ర
సురేష్
- నేడు వి
తీసిన ఛ



చిత్రం భళారే... విచిత్రం




బాబుకు ప్రేమతో...: తన కుమారుడికి సైకిల్ నేర్పిస్తున్న తండ్రి



ఆకాశంలో మెరుపులు.. సంద్రంలో వెలిగే శిఖలు

వివిధ సందర్భాలలో సాక్షి ఫొటోగ్రాఫర్లు తీసిన కొన్ని అపురూపాలు

బర్త్‌డే





మమతల తల్లి : కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు వచ్చిన ఓ తల్లి తన ఇద్దరి పిల్లలను మరో మాతృమూర్తికి అప్పగించగా.. ఇలా విసురుతూ కనిపించింది.



లైఫ్ ఈజ్ కలర్‌ఫుల్ : హోలీ సందర్భంగా...



చందమామలు ఆడగా.. సంద్రం మురిసిపోదా...

క్లిక్‌లోనూ కిక్

ఫీలో అద్భుతాలు సృష్టిస్తున్న
శర్మ
శాఖలో మాజీ సైనికోద్యోగి
ాయా చిత్రాల ప్రదర్శన

విశాఖ సిటీ :

ఆయనో మాజీ సైనికోద్యోగి. విధి నిర్వహణలో గన్ పట్టుకుని ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాంచారు. ప్రవృత్తి ఫొటోగ్రఫీ. కాలగర్భంలో కలిసిపోయే చరిత్రను సజీవంగా నిలిపేలా ఎన్నో విలువైన రూపాలను ఎప్పటికీ నిలిపి ఉంచే ఛాయాచిత్రాల్ని ఆయన తన కెమేరాలో బంధించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా చిత్రాలు తీస్తూ ఖ్యాతిగడించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రముఖ ఫొటోగ్రాఫర్ సురేష్ శర్మపై కథనం.

మంచు ముంచేస్తున్నా.. ఎడారి ఇసుకలో కూరుకుపోతున్నా.. చలి వణికిస్తున్నా.. విష జంతువులు వేటాడేందుకు ఉరుకుతున్నా.. ఆ కెమేరా మాత్రం క్లిక్ మంటూనే ఉంటుంది. అద్భుతమైన చిత్రాల్ని ప్రపంచానికి చూపిస్తునే ఉంటుంది. అందమైన, విభిన్నమైన, ఆకట్టుకునే ఫొటోలు తన కెమేరాలో బంధించడానికి కష్టమైనా ఇష్టంగా ప్రయత్నిస్తూనే ఉంటారు సురేష్ శర్మ. ఛండీఘర్‌కు చెందిన సురేష్ శర్మ ఇండియన్ ఆర్మీలో పనిచేశారు. 1984 నుంచి 1990 వరకూ ఆర్మీలో పనిచేశారు. ఆ తర్వాత తనకిష్టమైన ఫొటోగ్రఫీపై ఆసక్తి పెంచుకున్నారు. ముఖ్యంగా సురేష్ శర్మకు ట్రావెలింగ్‌తో పాటు ఫొటోగ్రఫీపై మక్కువ ఎక్కువ. చిన్నతనం నుంచి ఇంట్లో ఉండే కెమేరాలతో ప్రయోగాత్మకమైన ఫొటోలు తీసేందుకు ప్రయత్నించేవారు. క్రమంగా అదో హాబీగా మారిపోయింది. ఆర్మీ నుంచి రిటైర్ అయ్యాక.. పూర్తిస్థాయి ఫొటోగ్రాఫర్‌గా అవతారమెత్తారు.







భారత్ సౌందర్యాన్ని బంధిస్తారు

దేశంలోని సంస్కృతి, సంప్రదాయం, వారసత్వ సంపదపై ప్రేమ ఉన్న సురేష్ శర్మ.. తన ఫొటోగ్రఫీకి వాటినే సబ్జెక్టులుగా ఎంపిక చేసుకున్నారు. ప్రకృతి రమణీయతను సొంతం చేసుకున్న మన దేశంలో ప్రతి అణువూ అందంగా కనిపిస్తుందని ఆయన భావన. అందుకే కెమేరా కంటికి కనిపించే ప్రతి క్షణాన్ని ఎంతో అందంగా బంధించేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పటి వరకూ జమ్ము, రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమ బంగా, గుజరాత్.. ఇలా అనేక రాష్ట్రాల్లో తిరుగుతూ వైల్డ్‌లైఫ్, నేచర్ ఫొటోలు తీస్తుంటారు.

కింగ్ కోబ్రా వాహనంలో..

పాములు, వాటి జీవనసరళి, పాముకాటు వల్ల వచ్చే అనర్థాలు, పాములెందుకు కాటేస్తాయనే అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సురేష్‌శర్మ స్నేక్ సెల్ ప్రాజెక్టు పేరుతో ప్రత్యేక యాత్రలు చేస్తున్నారు. ఇందుకోసం తానే స్వయంగా కింగ్ కోబ్రా అనే వాహనాన్ని తయారు చేసుకొని దానిపైనే దేశాటన చేస్తున్నారు. నేషనల్ జాగ్రఫీ సొసైటీ భాగస్వామ్యంతో రెండు వైల్డ్ లైఫ్ ఫిల్మ్ ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారు. నేచర్ కన్జర్వేషన్ ఎడ్యుకేషన్ మిషన్ పేరుతో.. తాను తీసిన ఫొటోల ద్వారా ప్రజల్లో ప్రకృతిపట్ల బాధ్యత పెంపొందించాలన్నదే ఆయన లక్ష్యం. రచయితగానూ సురేష్ శర్మ అద్వితయ ప్రతిభ కనబరుస్తున్నారు. ఇండియన్ ఆర్మీపై, ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోని మిగ్-21పైనా రెండు కాఫీటేబుల్ బుక్స్ రచించి దేశాధికారుల మన్ననలు అందుకున్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన విశాఖకు చేరుకున్నారు. విశాఖ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌లో సురేష్ శర్మ తీసిన ఛాయా చిత్రాలూ ప్రదర్శించనున్నారు.



విశాఖ సిటీ | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

- ఫ్లైఓవర్ పై వుడా మల్లగుల్లాలు
- తేలని నిధుల కేటాయింపు
- సమీపిస్తున్న గడువు
- దాఖలు కాని టెండర్లు
- తలలు పట్టుకుంటున్న అధికారులు

ఎన్‌ఏడీ .. వీడని ముడి


ఎన్‌ఏడీ జంక్షన్

ఎన్ ఏడీ ఫ్లై ఓవర్.. నగరవాసుల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించే పై వంతెన .. వుడా చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. సెప్టెంబర్ మొదటి వారంలోనే పునాది వేయాలని ప్రతిపాదన.. కానీ ఇప్పటికీ ఈ వారధికి అడ్డంకిగా ఉన్న ముడులు వీడటం లేదు. ఒక వైపు నిధులపై స్పష్టత లేదు.. మరోవైపు ఒక్క టెండరూ దాఖలు కావడం లేదు. దీనిపై వుడా అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

విశాఖ సిటీ: నగరంలో అత్యంత కీలకమైన ఎన్‌ఏడీ కూడలిలో ఫ్లైఓవర్ నిర్మాణ ప్రాజెక్టు ఇంకా సందిగ్ధంగానే ఉంది. రూ.122.77 కోట్ల వ్యయంతో దేశంలోనే తొలిసారిగా రోటరీ మోడల్‌లో ఈ ఫ్లైఓవర్ నిర్మాణం జరిపేందుకు విశాఖ నగరాభివృద్ధి సంస్థ(వుడా) సిద్ధమైంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వుడా ఈ ప్రాజెక్టును తమ భుజాన వేసుకుంది. ఇందుకోసం జూలై 6న ఈపీసీ విధానంలో టెండర్లను ఆహ్వానించింది. గతంలో వుడా రూపొందించిన రెండు డిజైన్లతో పాటు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా కొత్త డిజైన్లు రూపొందించి ఇచ్చేలా టెండర్లను ఆహ్వానించింది. ఈ ప్రక్రియకు 45 రోజుల గడువు నిర్దేశించింది. ఈ గడువు ఈ నెల 21తో ముగియనుంది. అయితే.. ఇంత వరకూ ఒక్క టెండర్ కూడా దాఖలు కాకపోవడంతో వుడా అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇంకా నాలుగు రోజుల సమయం ఉండటంతో.. ఈ లోపు ఏవైనా సంస్థలు ముందుకు రావచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే.. ప్రాజెక్టు విషయంలో పలు సంస్థలు టెండర్లు దాఖలు చేసేందుకు ఉన్న సందేహాలను వ్యక్తపరచగా వాటిని నివృత్తి చేశారు.

కేంద్రం నుంచి రిక్తహస్తం?

ఎన్‌ఏడీ జంక్షన్ నగర కూడళ్లలోనే అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం. నగరం నుంచి గోపాలపట్నం, సింహాచలం, పెందుర్తి, అరకు వెళ్లేందుకు ఈ జంక్షనే ప్రధాన మార్గం. నగర శివారు ప్రాంతాలకు వెళ్లాలన్నా ఇదే కీలకమైన కూడలి. చెన్నై.. విజయవాడ నుంచి వచ్చే వాహనాలకు ఇదే ముఖ్య మార్గం. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికుల సంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మిస్తే తప్ప నగరం ట్రాఫిక్ ఝుంఝాటం నుంచి తప్పించుకోవడం కష్ట సాధ్యమని వుడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. 122.70కోట్ల రూపాయల వ్యయంలో దాదాపు రూ.70 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని వుడా భావించింది. అయితే శంకుస్థాపన చేసే తేదీ సమీపిస్తున్నా నిధుల విషయంలో కేంద్రం నుంచి ఎలాంటి సంకేతాలు రాకపోవడంతో వుడా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.


గతంలో రూపొందించిన ఫ్లైఓవర్ డిజైన్

నిధుల సమీకరణకు యత్నం

కేంద్రం నుంచి సంకేతాలు రాకపోవడంతో నిధుల సమీకరణపై అధికారులు దృష్టి సారించారు. వుడాకు రెవెన్యూ శాఖ అప్పగించిన భూములను అభివృద్ధి చేసి కొత్త ప్రాజెక్టులు సమకూర్చుకోవాలని భావించారు. అయితే రెవెన్యూశాఖ 11,742 ఎకరాలు అప్పగించినా ఎలేషన్ కమిటీ మాత్రం 1431 ఎకరాలకు మాత్రమే ఆమోద ముద్ర వేయడంతో మిగిలినవి రెవెన్యూ పరిధిలోనే ఉండిపోయాయి. వాటిని తమ అధీనం లోకి తీసుకునేందుకు రూ.1400 కోట్లు చెల్లించాలి. అయితే ఈ బదలాయింపునకు అయ్యే మొత్తం నుంచి వుడా మినహాయింపు కోరుతోంది. ఈ భూములు వస్తే వాటి ద్వారా అభివృద్ధి పనుల్లో వేగం పుంజుకునే అవకాశం ఉంది. కానీ ఇదంతా జరగడానికి ఇంకా సమయం పట్టనుంది. ఇప్పట్లో తేలే వ్యవహారం కాకపోవడంతో ఎన్‌ఏడీ ఫ్లైఓవర్ ప్రాజెక్టు శంకుస్థాపన మరికొన్ని నెలలు జాప్యం జరిగే అవకాశముంది.

హౌరా నుంచి కన్యాకుమారికి ప్రత్యేక రైలు

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు గాను ఈస్ట్‌కోస్ట్ రైల్వే హౌరా నుంచి పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ఈస్ట్‌కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్(కో–ఆర్డినేషన్) జి.సునిల్‌కుమార్ తెలిపారు.

రైలు నంబర్ :

05906 హౌరా–కన్యాకుమారి (స్పెషల్ ట్రైన్)

హౌరాలో ఆగస్టు 19వ తేదీన ఉదయం 06.05గంటలకు బయల్దేరి ఆగస్టు 20వ తేదీ మధ్యాహ్నం 01.30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖ నుంచి మధ్యాహ్నం 01.50గంటలకు బయల్దేరి ఆగస్టు 21వ తేదీ ఉదయం 09.50గంటలకు కన్యాకుమారి చేరుకుంటుంది.

ఈ ప్రత్యేక రైలులో 1–ఏసీ టూ టైర్, 3–ఏసీ త్రీ టైర్, 11–స్లీపర్ క్లాస్, 4–జనరల్ సెకండ్ క్లాస్, 2–సెకండ్ క్లాస్ సిటింగ్ కమ్ లగేజీ /దివ్యాంగుల కోచ్‌లు ఉంటాయి. ఈ రైలు ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలోని భద్రక్, జాజ్‌పూర్–కియోంఝర్ రోడ్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

సెప్టెంబర్ 17న శునక ప్రదర్శన

అల్లిపురం/ద్వారకానగర్(విశాఖ దక్షిణ): విశాఖ కెనెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న డాగ్ షో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపా రు. ఈ మేరకు స్థానిక మనోరమా థియేటర్ దరి జరిగిన ఒక కార్యక్రమంలో డాగ్ షో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అసోసియేషన్ కార్యదర్శి శ్రీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తరువాత మొదటి సారిగా విశాఖలో డాగ్‌షో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ డాగ్‌షోలో రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో పెట్ లవర్స్ హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. సుమారు 2వేల మంది కేసీఐలో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని తెలిపారు. విశాఖలోనే 200 మంది రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. జూలై 30వ తేదీ నాటికి 160 రిజిస్ట్రేషన్‌లు జరిగాయన్నారు. మూడు వందల వరకు రిజిస్టర్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ప్రదర్శనలో 50 వరకు వివిధ జాతుల శునకాలు పాల్గొంటాయని తెలియజేశారు.

పాల్సీఫారం మలేరియాపై అప్రమత్తం

సీతంపేట (విశాఖ ఉత్తర): సీతంపేటలో మలేరియా జ్వరాల ఉధృతి పెరిగింది. స్థానిక శ్రీహరి వీధిలో నివసిస్తున్న కృష్ణమూర్తి (60) ప్రమాదకరమైన పాల్సీఫారం మలేరియా జ్వరం బారిన పడ్డారు. పాడేరుకు చెందిన కృష్ణమూర్తి వ్యాపార నిమిత్తం సీతంపేటలో ఉంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సంభవించే మలేరియా పాల్సీఫారం చాలా ప్రమాదకరమైన జ్వరం కావడంతో జీవీఎంసీ పబ్లిక్‌హెల్త్, మలేరియా విభాగాలు అప్రమత్తమయ్యాయి. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పబ్లిక్ హెల్త్, జిల్లా మలేరియా విభాగం అధికారులు శుక్రవారం పేషెంట్ ఇంటికి వెళ్లి పరిస్థితి పరిశీలించారు. రోగికి మందులు అందజేశారు. జీవీఎంసీ వైద్యాధికారి లక్ష్మీ తులసి మాట్లాడుతూ ఏజెన్సీలో వ్యాపించే పాల్సీఫారం మలేరియా ప్రమాదకరమైనదని, దోమ కుట్టడం వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని తెలిపారు. ఈ జ్వరంపై స్థానికులకు అవగాహన కల్పించారు. దోమకాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్తుని ఇంటి చుట్టూ దోమల మందు పిచకారీ చేశారు. శ్రీహరివీధిలో మంచినీటి గోళాలు, కుండీల్లో దోమ లార్వాల నివారణకు మందు కలిపారు. కార్యక్రమంలో మలేరియా సిబ్బంది అప్పలరాజు, శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుర్ల డేవిడ్ పాల్గొన్నారు.


మలేరియా పేషెంట్‌ను పరామర్శిస్తున్న వైద్యాధికారి తులసి, డేవిడ్


పార్క్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

కలెక్టరేట్ వద్ద పార్కు ప్రారంభం

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): కలెక్టరేట్ ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కును కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వుడా, జీవీఎంసీల సహకారంతో సుమారు రూ.10 లక్షలతో ఈ పార్కును అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కలెక్టరేట్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలు సేద తీరేందుకు ఈ పార్కు ఉపయోగపడుతుందన్నారు. త్వరలో కలెక్టరేట్ వెనుక వైపు ఎకరా స్థలంలో కాన్ఫరెన్స్ హాల్, కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వుడా వీసీ బసంత్ కుమార్, డీఆర్వో చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణహాని ఉందన్నా పట్టించుకోవడం లేదు

- త్రీ టౌన్ పోలీసులపై సీపీకి ఫిర్యాదు
- రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

అల్లిపురం(విశాఖ దక్షిణ): ఒక వ్యక్తి నుంచి ప్రాణభయం ఉందని ఫిర్యాదు చేసినా త్రీటౌన్ పోలీసులు పట్టించుకోవడం లేదని వాసవానిపాలేనికి చెందిన గోపీ నగర పోలీస్ కమిషనర్ యోగానంద్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. బాధితుడు గోపీ కథనం ప్రకారం... బాధితుడు వాసవానిపాలెం జిరాక్స్ షాపు నిర్వహిస్తున్నాడు. అతనికి హరి అనే వ్యక్తి రూ.200 బకాయి పడ్డాడు. ఆ డబ్బులు అడిగినందుకు హరి కొందరు యువకులను తీసుకునివచ్చి రాడ్లతో వెంటాడి కొట్టడానికి ప్రయత్నించాడని, భయంతో లాసన్స్‌బే కాలనీవైపు పరుగు పెట్టటంతో స్థానిక మహిళలు అడ్డుకున్నారని తెలిపాడు. త్రీటౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేసినా ప ట్టించుకోలేదని బాధితుడు వివరించాడు. ఇప్పటికీ హరి స్థానికంగా గల వి.లక్ష్మణరావు అనే వ్యక్తితో కలసి బెదిరింపుల కు పాల్పడుతున్నాడని ఆరోపించాడు. షాపు వదిలి వెళ్లకపోతే చంపుతానని బెదిరింపులకు పాల్పడుతున్నారని, తనకు రక్షణ కల్పించాలని బాధితుడు సీపీని కోరాడు.

అమిత్‌షా దృష్టికి ఓబీసీల సమస్యలు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు) : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటన విజయవంతం కావాలని ఆ పార్టీ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి రవి కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నగర కార్యాలయంలో శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల ఓబీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 28, 29వ తేదీల్లో బెజవాడలో అమిత్‌షా పర్యటించనున్నారని, ఈ పర్యటనలో ఓబీసీల సమస్యను షా దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కనకారావు, జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవి కుమార్

ఇగ్నోలో పీజీ డిప్లమో కోర్సులకు ప్రవేశాలు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ పీజీ డిప్లమో, డిప్లమో ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలో నివసించే అభ్యర్థులు విశాఖ ప్రాంతీయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రాయితీ

బీఏ, బీకామ్, బీఎస్సీ, బీటీఎస్, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల్లో చేరే ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రాయితీ ఉందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

దురహంకార మంత్రికి తక్షణం ఉద్వాసన

- వైఎస్సార్‌సీపీ డిమాండ్
- అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం
- ఎలుగెత్తిన దళిత,విద్యార్థి, ప్రజా సంఘాలు



అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కోలా గురువులు, జాన్‌వెస్లీ తదితరులు

అహంకారపూరిత ధోరణితో, బాధ్యతారహిత రీతిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆమాత్యుడిపై ఆగ్రహావేశాలు ఎగసిపడుతున్నాయి. సభ్యత మరిచి, సాటి మనుషులను అవమానపరిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డిపై విమర్శనాస్త్రాలు వెల్లువవుతున్నాయి. రాజ్యాంగ హక్కులను కించపరుస్తూ, హుందాగా జీవిస్తున్న వారిని చిన్నబుచ్చుతూ మాట్లాడిన మంత్రిని వెంటనే డిస్మిస్ చేయాలని, అతడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేయగా; వివిధ విద్యార్థి, ప్రజా సంఘాలు మంత్రిని శిక్షించాలని నినదించాయి.


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం) : అహంకార పూరిత రీతిలో మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి తీరుకు నిరసనగా 23వ వార్డులోని అంబేడ్కర్ విగ్రహానికి వీరు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివ రామకృష్ణ, కార్యదర్శి చెన్నా జానకిరాం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ దేశ ప్రథమ పౌరుడు కూడా దళితుడే అన్న విషయాన్ని మంత్రి గుర్తుంచుకోవాలన్నారు. సీఎం చంద్రబాబు ఆమధ్య ఓ సభలో మాట్లాడుతూ దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారనిచెప్పడం...ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి ఎస్సీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే పాలకుల వైఖరి అర్థమవుతుందని విమర్శించారు. దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త కోలా గురువులు మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణను తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ మాట్లాడుతూ దమ్ముంటే దళిత వాడలకు వచ్చి వారితో మాట్లాడాలని సవాలు విసిరారు. మంత్రిని పదవి నుంచి తొలగించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో అరెస్ట్ చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి గుత్తుల నాగభూషణం, నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ షరీఫ్, నగర కార్యదర్శి లండా రమణ, 22వ వార్డు అధ్యక్షుడు దశమంతుల మాణిక్యం, 26వ వార్డు అధ్యక్షుడు అలుపన కనకరెడ్డి, 23వ వార్డు అధ్యక్షుడు అలమండ విజయకుమార్, వార్డు ప్రధాన కార్యదర్శి చెన్నా సాయిబాబు, బీసీసెల్ ప్రతినిధి ప్రధాన శత్రువు, కోరుకొండ ప్రసాద్, నడిగట్ల ఆనంద్, పి.నందు, జమీల్, మహిళా నాయకులు కాకిపద్మ, వై.ఎస్.మణి, నడిగట్ల హెమిమా, కార్యకర్తలు పాల్గొన్నారు.

తక్షణమే బర్తరఫ్ చేయాలి

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): దళితులను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వైఎస్ఆర్ స్టూడెంట్స్ యూనియన్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఉదయం ఏయూ అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు, వైఎస్సార్‌ఎస్‌యూ నాయకులు నిరసన కార్యక్రమం ఏర్పాటు చేసి మంత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు వెంటనే ఆదినా రాయణ రెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగిం చి, బహిరంగ క్షమాపణ చెప్పించాలన్నా రు. గవర్నర్ జోక్యం చేసుకుని ఆది నారా యణ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్ బాబు, టి.సురేష్ కుమార్, సురేష్ కుమార్, విద్యార్థి నాయకులు కుమార స్వామి, జి.నాని, ఈశ్వర్, మధు, రాధా, శంకర్, మర్రివేముల శ్రీనివాస్ తదితరులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రిపై మండిపాటు

- ఎల్ఐసీ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసనల హోరు
- ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు ఖండన


ఆందోళన చేస్తున్న అంబేడ్కర్ సొసైటీ, ప్రజా సంఘాల సభ్యులు

డాబాగార్డెన్స్: అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిపై ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, మానవ హక్కుల వేదిక మండిపడ్డాయి. డాబాగార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయా సంఘాలు ధ్వజమెత్తాయి. మార్కెటింగ్ మంత్రి సీహెచ్ ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణం స్పందించాలని, అతడికి వెంటనే ఉద్వాసన పలకాలని బాబా సాహెబ్ అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కల్యాణరావు, జైభీమ్ కల్చరల్ అసోసియేషన్ నాయకుడు కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై సీఎం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేవారు. సొసైటీ ప్రతినిధులు గారా సూర్యారావు, కె.పరదేశినాయుడు, కె.సాధు, అలమండ ప్రసాద్, టి.కాంతారావు, పి.వి.ఆర్.మోహనరావు, రైల్వే ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధి పి.రామకృష్ణ, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెయ్యి వెంకటరమణ, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, మహిళ చేతన కార్యదర్శి కె.పద్మ, దళిత నాయకుడు కొప్పుల వెంకట్రావు, మానవహక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి కృష్ణ, ప్రజాగాయకుడు దేవిశ్రీ, జంగా త్రిమూర్తులు, బొబ్బాది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

'రోహిత్‌ది ప్రభుత్వ హత్యే...'


రోహిత్‌ది ప్రభుత్వ హత్యని నినదిస్తున్న నిరసనకారులు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణం): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వేముల రోహిత్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని మహిళా చేతన కార్యదర్శి కె.పద్మ ఆరోపించారు. మానవ హక్కుల వేదిక, మహిళ చేతన, చైతన్య మహిళ సంఘం, పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోహిత్ ఎలాటి పరిస్థితుల్లో చనిపోయాడో అందరికీ తెలిసిందేనన్నారు. ఈ మృతిపై ప్రభుత్వం కమి షన్‌ను వేసిందని, అలహాబాద్ రిటైర్డ్ జడ్జి రూపన్‌వాలా ఆధ్వర్యం వహించారని తెలి పారు. రోహిత్ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడని, అతని మృతికి వీసీ తదితరులు ఎంత మాత్రం కారణం కాదని, అసలు రోహిత్ దళితుడే కాదని కమిషన్ నివేదిక సమర్పించిదని తెలిపారు. మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ, కె. అనురాధ, పౌరహక్కుల నేత పి.వి.రమణ, మహిళ చేతన ప్రతినిధులు రమణి పాల్గొన్నారు.

విద్యార్థిని మరణానికి కారకులపై చర్యలు

దళిత విద్యార్థిని మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ.. దళిత కులాల సంక్షేమ సేవా సంఘం నిరసన చేపట్టింది. సంఘం జిల్లా అధ్యక్షుడు పతివాడ రాంబాబు, సంఘం సలహాదారుడు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి చిన్నారావు మాట్లాడుతూ నాతవరం మండలం డి.ఎర్ర టవరం గ్రామానికి చెందిన ఊసా నూకరత్నం చీడికాడ మండలం కోనాం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఇంటర్ ఫస్టియ ర్‌లో చేరిందన్నారు. అనారోగ్యం తో బాధపడుతున్న నూకరత్నానికి ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సరయిన చికిత్స ఇప్పించలేదని, దాంతో ఆమె గత నెల 31న చనిపోయిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెయ్యి వెంకటరమణ, జ ల్లూరు ప్రసాదరావు, గాతాడ సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఏడీలో మళ్లీ మట్టి పరీక్షలు


ఎన్‌ఏడీలో నిర్వహిస్తున్న మట్టి పరీక్షలు

ఎన్ఏడీ జంక్షన్ (విశాఖ పశ్చిమం): ఎన్ఏడీలో మళ్లీ మట్టి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఎనిమిది నెలల క్రితం జంక్షన్ నాలుగు వైపులా మట్టి పరీక్షలు నిర్వహించారు. ఇన్నాళ్లకు మళ్లీ పరీక్షలు నిర్వహించడంతో స్థానికులు ఆసక్తితో గమనించారు. ఎన్‌ఏడీ జంక్షన్ వద్దఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు ఉడా సన్నద్ధమైన నేపథ్యంలో ఈ పరీక్షలు జరుగుతూ ఉండడంతో పనులు మొదలవుతాయోమోనని అంతా చర్చించుకున్నారు. ఇక్కడ భూమి పటుత్వం ఏవిధంగా ఉందో, పిల్లర్లు ఎంత లోతులో వేసేందుకు అవకాశం ఉందో గుర్తించేందుకు ఈ పరీక్షలు చేస్తున్నట్టు వీటిని నిర్వహిస్తున్న సిబ్బంది చెబుతున్నారు. ఈ వివరాల ఆధారంగా వ్యయం అంచనాను, టెండర్ మొత్తాన్ని నిర్ణయిస్తారని పేర్కొంటున్నారు. ఏదేమైనా ఇక్కడ పనులు మొదలై వంతెన కల సాకారమైతే కష్టాలు తీరినట్టేనని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అగ్నిమాపక శాఖలో 1051 డ్రైవర్ పోస్టుల భర్తీ

నర్సీపట్నం : అగ్నిమాపకశాఖలో 1051 డ్రైవర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని విపత్తులు, అగ్నిమాపకశాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ కె.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన నర్సీపట్నం వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18 అధునాతన ఫైర్ వాహనాలను కొనుగోలు చేశామన్నారు. 54 మీటర్ల ఎత్తులో ప్రమాదాలు జరిగితే నిరోధించడానికి హైడ్రాలిక్ ప్లాట్‌ఫాంను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అగ్నిమాపకశాఖలో వినూత్న మార్పులు తీసుకురావటం జరిగిందన్నారు. విపత్తులు, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 50 మంది సిబ్బంది ఒరిస్సాలో శిక్షణ పొందారన్నారు. 25మంది ఫైర్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ప్రత్యేక శిక్షణ నిమిత్తం 50 మందిని నాగపూర్‌కు పంపిస్తున్నామన్నారు. అన్ని విధాలుగా అగ్నిమాపకశాఖను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు.

అంతర్జాతీయ చెస్ పోటీలకు చలపతి విద్యార్థిని


వర్షిణిని అభినందిస్తున్న బాలరెడ్డి

గాజువాక : బ్రెజిల్‌లో ఈనెల 21నుంచి 31వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ కేడెట్ చదరంగం పోటీలకు స్థానిక చలపతి స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న ఎం.సాహితీ వర్షిణి ఎంపికై ంది. ఆమె శనివారం బయల్దేరనున్నట్టు పాఠశాల డైరెక్టర్ ఎ.బాలరెడ్డి తెలిపారు. పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమెను అభినందించారు. ఈ ఏడాది జలంధర్‌లో జరిగిన జాతీయ స్థాయి అండర్–9 చదరంగం పోటీల్లో రజిత పతకం సాధించడం ద్వారా బ్రెజిల్‌లో జరగనున్న ప్రపంచ చాంపియన్‌షిప్, అంతర్జాతీయ ఏషియన్ గేమ్స్ పోటీలకు సాహితీ వర్షిణి అర్హత సాధించింది. వర్షిణి ప్రస్తుత ఫిడే ఇంటర్నేషనల్ రేటింగ్ 1368తో దూసుకుపోతోంది. అండర్–9 పోటీల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాంపియన్‌షిప్‌ను కూడా ఆమె కైవసం చేసుకుంది. ఇప్పటివరకు పాల్గొన్న అండర్–9 రాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌తోపాటు పాల్గొన్న అన్ని పోటీల్లో అసమాన ప్రతిభను కనబర్చిందని ఈ సందర్భంగా బాలరెడ్డి తెలిపారు.



మధురవాడ - రామునాయుడు: 9010275754
పీఎంపాలెం-సత్యనారాయణ: 9505507672
పద్మనాభం-బంగారునాయుడు: 9640947827
కొమ్మాది-ఎంవీఎస్ బాపూజీ: 9666203555

విశాఖ సిటీ | శనివారం | ఆగస్టు | 19 | 2017

శ్రావణలక్ష్మీ నమోస్తుతే

● భక్తి శ్రద్ధలతో ఆఖరి శ్రావణ శుక్రవారం పూజలు



దుర్గాదేవి ఆలయంలో మహిళలు పూజలు

మధురవాడ/పీఎంపాలెం: ఆఖరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని జీవీఎంసీ 4,5 వార్డుల్లోని మధురవాడ, పీఎంపాలెం పరిసర ప్రాంతాల్లో గల ఆలయాల్లో మహిళలు అమ్మవార్లను శ్రావణ లక్ష్మిగా పూజించారు. స్వతంత్రనగర్‌లోని లక్ష్మీదేవి ఆలయం, శివశక్తినగర్ నాగ దుర్గా అమ్మవారి కోవెల, చంద్రంపాలెం జాతర గట్టు దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం, ఇతర ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మ వారికి కళశం ఏర్పాటు చేసి, వస్త్రం, గాజులతో కుంకుమ, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు విశేషంగా తరలి వచ్చారు.

12 వేల మందికి ఎమ్మార్ వ్యాక్సిన్



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న పీహెచ్‌ఎన్ స్వర్ణలత

మధురవాడ: మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటి వరకు 12వేల మంది వరకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేసినట్టు వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ చెప్పారు. శుక్రవారం బొట్టవాని పాలెం శ్రీ కృష్ణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 420మంది పిల్లకు పీహెచ్‌ఎన్ స్వర్ణలత, ప్రిన్సిపాల్ సూరిబాబు పర్యవేక్షణలో పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. మీజిల్స్ రుబెల్లా తట్టు మరియు దగ్గ తుమ్ములు ద్వారా వచ్చే ప్రాణాంతకమైన వ్యాధులను నివారిస్తుందన్నారు. 9నెలలు నుంచి 15 ఏళ్ల పిల్లలకు వేస్తున్నట్టు చెప్పారు. **తాళ్లవలస పీహెచ్‌సీ పరిధిలో1980 మందికి**

తగరపువలస(తాళ్లవలస): భీమిలి మండలం తాళ్లవలస ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో శుక్రవారం ఏడు పాఠశాలలకు చెందిన 1980 మంది విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా వాక్సిన్లను ఏఎన్‌ఎంలు అందించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి అప్పలకొండ మాట్లాడుతూ తల్లిదండ్రులు విధిగా తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్లు ఇప్పించాలని కోరారు.

దైవచింతనతో ప్రశాంతత



పూజలు చేస్తున్న సర్పంచ్ రమణ తదితరులు

ఆనందపురం : అందరూ దైవత్వాన్ని అలవర్చుకుంటే సమాజంలో శాంతి నెలకుంటుందని లొడగల వానిపాలెం సర్పంచ్ లొడగల రమణ అన్నారు. స్థానిక భూలోక మాత ఉత్సవాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కంచుబోయిన శ్రీను, మాజీ ఉప సర్పంచ్ కంచబోయిన అప్పలరాజు, సభ్యులు కిలాని రాము, ఈగల యర్రయ్య, నరిసింగరావు, లొడగల సన్యాసిరావు పాల్గొన్నారు.

ఆదిత్యనగర్‌లో గణపతి ఉత్సవ రాట



ఆదిత్యనగర్(మధురవాడ): నగరంపాలెం రోడ్డులోని ఆదిత్యనగర్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణకు శుక్రవారం బైపిల్లి బాబూరావు దంపతులు పూజలు నిర్వహించి ఉత్సవ రాట ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎల్ఎస్ నాయుడు, నాగోతి సూర్య ప్రకాశరావు, చలసాని కృష్ణప్రసాద్, వాండ్రాసి రవికుమార్, తాతారావు, టి. అప్పారావు, పోతిన అప్పారావు, కుమార్‌రాజా, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆధునిక సేద్యంతో అధికోత్పత్తి

వ్యవసాయశాఖ జేడీ శివప్రసాద్



పీఎంపాలెం(భీమిలి):

వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఖరీఫ్ వరినాట్లు మందకొడిగా సాగుతున్నాయని జేడీ పి.శివప్రసాద్ అన్నారు. ఈ పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే తక్కువ నీరు ఉపయోగించి వరి పండించే ఆరుతడి పద్ధతిని రైతులు అనుసరించాలన్నారు. ఆరుతడి విధానంలో వరిసాగు చేపట్టాలన్నారు. అప్పుడే ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. సాగుకు అడపాదడపా పడే తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో లక్షా 8 వేల ఎకరాల్లో వరినాట్లు లక్ష్యంకాగా సుమారు 25 శాతం మాత్రమే పూర్తయ్యాయన్నారు. జిల్లాలో ఖరీఫ్ సాగు, ఆధునిక సేద్యంపై ఆయన మాటల్లోనే...

ప్ర: సంప్రదాయ, ఆధునిక వరిసాగు పద్ధతులతో లాభాలు వివరించండి.

జ: సంప్రదాయ పద్ధతుల్లో వరిసాగు అధిక వ్యయం, శ్రమతో కూడుకున్నది. ఆధునిక పద్ధతుల్లో దుక్కుల నుంచి దమ్ము, చదును చేయడం, వరినాట్లు వంటి పనులన్నీ యంత్రాల సాయంతో సమర్ధంగా పూర్తి చేయవచ్చు.పెట్టుబడి తగ్గుతుంది.

ప్ర: దిగుబడి ఎలా ఉంటుంది?

జ: సంప్రదాయ సాగు కంటే 20 శాతం ధాన్యం దిగుడి అధికంగా ఉంటుంది. రెండు పిలకలు నాటితే సుమారు 40 పిలకల వరకూ దుబ్బుచేసి పుష్టికరమైన పంట చేతికి వస్తుంది. మార్కెట్‌లో మంచి రేటు కూడా ఉంటుంది.

ప్ర: జిల్లా వ్యవసాయశాఖ రైతులకు అందిన సేవలు వివరించండి.

జ: వరి విత్తనాల సమస్య లేకుండా జిల్లాలోని అన్ని మండలాలకూ 17 వేల క్వింటాళ్లకు పైగా మేలు రకం విత్తనాలను రాయితీపై ఇచ్చాం.

1371 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు, 200 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశాం.

ప్ర: ఆధునిక వ్యవసాయంపై రైతుల స్పందన ఎలా ఉంది.

జ: ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. భూసార పరీక్షలు నిమిత్తం జిల్లాలో 52 వేలకు పైగా రైతులకు భూసార హెల్త్ కార్డులు అందజేశాం. భూమి సారాన్ని బట్టి ఎరువుల వినియోగం అన్న సంశయంపై రైతులకు శిక్షణ ఇస్తున్నాం.

ప్ర: ఎరువుల పరిస్థితి!

జ: జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా ఉన్నాయి. జింక్ సల్ఫేట్ 306 టన్నులు, చౌడును నివారించే జిప్సం 227 టన్నులు మండల వ్యవసాయ కార్యాలయాల ద్వారా అవసరమైన రైతులకు ఉచితంగా సరఫరా చేస్తున్నాం.

ప్ర: వరి సాగులో ఉపయోగించే ఆధునిక యంత్రాలకు రాయితీ ఉంటుందా?

జ: వరిసాగులో ప్రధానంగా దమ్ము దుక్కులకు ఉపయోగపడే పవర్ టిల్లర్, విత్తనాలు నాటడానికి ఉపయోగించే డ్రమ్ సీడర్, నూర్పుడి యంత్రం, మరికొన్నింటిని 50 శాతం రాయితీపై రైతులకు అందజేస్తున్నాం.

ప్ర: వీటి కోసం ఎవరిని సంప్రదించాలి?

జ: మండలాల్లోని అన్ని వ్యవసాయశాఖ కార్యాలయాలలో ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారం లభిస్తుంది. నిబంధనలకు లోబడి రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్ర: 'పొలం పిలుస్తోంది' ప్రయోజనాలు..

జ: ప్రతి మంగళ, బుధవారాలలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులు, సిబ్బంది గ్రామాలలోని రైతుల వద్దకు నేరుగా వెళ్లి ఆధునిక వ్యసాయం, యంత్రాల వినియోగం, భూసంరక్షణ తదితర అంశాలపై సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు. ఇది రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

ఆలయాలను పూర్తిగా నిర్మించాల్సిందే

● అఖిలపక్ష నాయకుల డిమాండ్



అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు

కొమ్మాది (చేపలుప్పాడ): రోడ్డు నిర్మాణంలో భాగంగా 12 మంది అమ్మవార్ల ఆలయాలను నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని అధికారులు నిలబెట్టుకోక పోతే ఆందోళన చేపడతామని అఖిలపక్షం నాయకులు స్పష్టం చేశారు. చేపలుప్పాడ పంచాయతీ వద్ద రామాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో నాయకులు కార్యాచరణ ప్రకటించారు. మంగమారిపేట నుంచి భీమిలి వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణ క్రమంలో చేపలుప్పాడ పంచాయతీ పాతూరు వద్ద రహదారికి ఆనుకుని ఉన్న ఆలయాలను తొలగించాలని కాంట్రాక్టర్లు , ఆర్అండ్‌బీ అధికారులు నిర్ణయం తీసుకున్నారని, అయితే దాన్ని గతంలో స్థానిక గ్రామ పెద్దలు, అఖిల పక్ష నాయకులు వ్యతిరేకించామన్నారు. అప్పుడు అధికారులు చక్కువాని పాలెంలో ఉన్న రామాలయం పక్కన 12 మంది అమ్మవార్ల ఆలయాలను రూ. 11 లక్షల వ్యయంతో నిర్మిస్తామని మాట ఇచ్చారని ఇప్పుడు సగంలో ఆలయాలు నిర్మించి ఆపేశారని అన్నారు. ఈ విషయాన్ని అధికారులను ప్రశ్నించగా మావద్ద నిధులు లేవని ఇంతకన్నా ఆలయాలు నిర్మించలేమని చేతులెత్తేయడం సరైంది కాదన్నారు. ఆలయాలు నిర్మాణం పూర్తి చేయకుండానే పాతూరు వద్ద ఉన్న ఆలయాలను తొలగించడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని, భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని వీరు హెచ్చరించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దొలపల్లి కొండబాబు, బీజేపీ యువమోర్చ పట్టణ ఉపాధ్యక్షుడు దోని నాగరాజు, మాజీ ఎంపీటీసీ చీపుళ్ల శ్రీను, టీడీపీ నాయకులు కారి అప్పారావు, మైలపిల్లి రాము, ఏడు గ్రామాల కుల పెద్దలు పాల్గొన్నారు.

రుణాల ఇంటర్వ్యూలకు 244 మంది హాజరు



పద్మనాభం: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రెడ్డిపల్లి, అనంతవరం స్టేట్ బ్యాంకులకు సంబంధించి స్వయం ఉపాధి రుణాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 244 మంది హాజరయ్యారు. బ్యాంకు మేనేజర్లు కె.విజయకుమార్, కె.శ్రీలలిత ఇంటర్వ్యూలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీడీవో సి.హెచ్.నిర్మలాదేవి పాల్గొన్నారు.

నాగవంశ సంక్షేమ సంఘ సమావేశం రేపు

పద్మనాభం: పద్మనాభం జిల్లా పరిషత్ బంగ్లా వద్ద ఆదివారం జిల్లా నాగ వంశ సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్టు నాగ వంశం సంక్షేమ సంఘం రూరల్ జిల్లా అధ్యక్షుడు గాడు శ్రీను తెలిపారు. భీమునిపట్నం, పద్మనాభం మండల కమిటీలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశానికి సభ్యులు, కులపెద్దలు హాజరు కావాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

పద్మనాభం: మండలంలోని రేవిడి పంచాయతీ రౌతులపాలెం ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు ప్రారంభించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు ఎ.గంగరాజు, స్థానిక నాయకుడు. పి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేయండి

పద్మనాభం: ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని మండల విద్యా శాఖ అధికారి ఎస్.సూరిబాబు అన్నారు. ఎమ్మార్సీలు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21, 22 తేదీల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్సుల్లో జరగనున్న టెలికాన్ఫరెన్సుకు హాజరు కావాలని సూచించారు.సమావేశంలో సీఆర్పీలు పాపు నాయుడు, రమణ, గౌరమ్మ, జట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ రసాభాస



పోలీస్‌స్టేషన్ వద్ద గ్రామస్తుల ఆందోళన


కల్యాణ మండపం నిర్మించొద్దని వేడుకుంటున్న గ్రామస్తులను పక్కకు ఈడ్చేస్తున్న పోలీసులు

చోడవరం టౌన్: పోలీసు బందోబస్తుతో అధికారపార్టీ సర్పంచ్ దొమ్మేసి అప్పలనర్సతో పాటు నాయకులు, అధికారులు శుక్రవారం ఉద యం 6 గంటలకే అన్నవరం గ్రామానికి చేరుకున్నారు. కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపనకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరుకొని అడ్డగిం చారు. తోపులాట చోటుచేసుకుంది. ఒకానొక దశలో అధికారపార్టీ వర్గం దాడికి సిద్ధమైంది. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. అదే సమయానికి వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రామానికి చేరుకొని గ్రామస్తులకు అండగా నిలి చారు. మండపం నిర్మాణానికి కేటాయించిన స్థలా నికి చెరోవైపు ఇరువర్గాలు చేరుకున్నాయి. మండపం నిర్మించాలంటూ టీడీపీ వర్గం, తమను చంపిన నిర్మించుకోండి అంటూ గ్రామస్తులు పోటా పోటీగా నినాదాలు చేశారు. నిర్మాణం చేపడితే ఆత్మహత్య చేసుకుంటామంటూ కొందరు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. కలసిమెలిసి ప్రశాంతంగా ఉన్న గ్రామస్తులను విడదీయొద్దని మరి కొందరు వేడుకున్నారు. గ్రామస్తులకు ఇష్టం లేకుండా నిర్మాణాలు చేపట్టాలని ఏచట్టంలో ఉందో చెప్పాలంటూ అధికారులను నిలదీశారు. శంకుస్థాపన పనులను ఎవరూ అడ్డుకోరాదంటూ సీఐ శ్రీనివాసరావు గ్రామస్తులను హెచ్చరించారు. సోమవారం వరకు పనులు ఆపాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు సీఐని కోరగా.. ఈ రోజు కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోతారని సోమవారం నుంచి పనులు మొదలు పెడతారని సీఐ పేర్కొన్నారు. శంకుస్థాపనను అడ్డుకోబోయిన వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు గ్రామస్తులు, మహిళలు 21 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాము వాహనాల్లో రామంటూ వారంతా అన్నవరం గ్రామం నుంచి పోలీసు స్టేషన్ వరకూ ర్యాలీగా వెళ్లారు. ఎమ్మెల్యే అరాచక పాలన నశించాలని, ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. కొత్తూరు జంక్షన్‌లో రాస్తారోకో నిర్వహించి, పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

- ఉద్రిక్తతల నడుమ కల్యాణ మండపానికి శంకుస్థాపన
- టీడీపీ, వైఎస్సార్‌సీపీ వర్గాలు బాహాబాహీ
- 21మంది అరెస్టు, విడుదల
- ఎమ్మెల్యే అరాచక పాలన నశించాలంటూ ర్యాలీ, రాస్తారోకో
- గ్రామాల్లో చిచ్చుపెట్టొద్దని మిలట్రీనాయుడు కన్నీరు

ఏడోసారి శంకుస్థాపన..

గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులను పోలీసులు తీసుకెళ్లిన వెంటనే సర్పంచ్ డి.అప్పలనర్స పోలీసుల పహారాలో కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అధికారులు మార్కింగ్ ఇచ్చారు. ఇలా శంకుస్థాపన చేయడం ఇది ఏడోసారి. ఐదేళ్లుగా రూ.5లక్షలు కేటాయించానని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎప్పటికప్పుడు చెప్పుకొస్తూ ఎమ్మెల్యే రాజు ఆరుసార్లు శంకుస్థాపనలు చేపట్టారు. ఎన్నటికీ నిర్మాణం చేపట్టకపోవడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డిని కోరి రూ.18 లక్షలు మంజూరు చేయించడంతో ఉలిక్కిపడిన ఎమ్మెల్యే హైడ్రామా నడుమ దగ్గరుండి ఏడోసారి శంకుస్థాపన చేయించారు.

ఎమ్మెల్యే వల్లే గొడవలు..



వారం రోజులుగా గొడవలకు ఎమ్మెల్యేయే కారణమని పాల సంఘం అధ్యక్షుడు పుల్లేటి సూరిబాబు అన్నారు. ఐదేళ్లుగా కల్యాణమండపం నిర్మాణానికి ఎమ్మెల్యే చుట్టూ తిరిగానని అప్పడు ప్రతీసారీ శంకుస్థాపనలు తప్ప పనులు చేపట్టలేదన్నారు. గ్రామస్తులు రూ.3లక్షలు ఇస్తే విశాఖ డెయిరీ నుంచి రప్పిస్తానని అనడంతో ఒకదశలో మూడు లక్షలు పట్టుకొని ఎమ్మెల్యే వద్దకు వెళ్లానన్నారు. దానిని కనకమహాలక్ష్మి బ్యాంకులో డిపాజిట్ చేయమన్నారు. ఎంతకూ పనులు చేపట్టకపోవడంతో ఆ నిధులు తీసుకొచ్చి పాలసంఘం అకౌంటులో వేశాను. వైఎస్సార్‌సీపీ నాయకులను కలిసి సమస్య వివరించాను.వారు వెంటనే స్పందించి ఎంపీ విజయసాయిరెడ్డి నుంచి రూ.18 లక్షలు మంజూరు చేయించారు. దీనిని తట్టుకోలేని ఎమ్మెల్యే గ్రామంలోని కొందరిని రెచ్చ గొట్టి వారికే కాంట్రాక్టు ఇచ్చి గొడవలు రేపారు. – **పుల్లేటి సూరిబాబు**

'సాక్షి'లో ఉచిత నేత్ర వైద్యశిబిరం



'సాక్షి' సిబ్బందికి నేత్ర పరీక్షలు చేస్తున్న మ్యాక్సివిజన్ వైద్యులు

విశాఖసిటీ: 'సాక్షి' ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. 'సాక్షి' విశాఖ సిటీ యూనిట్ బ్రాంచి మేనేజర్ రేవతి ఆధ్వర్యంలో మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రి వైద్యులు శుక్రవారం మధ్యాహ్నం నుంచి 'సాక్షి' ఉద్యోగులందరికీ నేత్ర పరీక్షలు చేశారు. కంటి చూపు మందగించడం, వాటి వల్ల వచ్చే అనర్థాలు, మధుమేహం ఉన్నప్పుడు కంటి చూపు రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు అవగాహన కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు నేత్ర పరీక్షలు నిర్వహించేందుకు మ్యాక్సివిజన్ వైద్యులు ప్రివిలైజ్ కూపన్‌లు అందజేశారు.

జీఎస్టీపై ఉద్యోగులకు శిక్షణ


ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): ఏయూ వాణిజ్య నిర్వహణ విభాగంలో నిర్వహిస్తున్న జీఎస్టీపై నెల రోజుల శిక్షణ కార్యక్రమం రెండవ బ్యాచ్‌ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీఎస్టీపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి నిపుణులను తీర్చిదిద్దే విధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఉద్యోగులకు ఉపయుక్తంగా సాయంకాల వేళల్లో తరగతులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సమాజ అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన డీసీఎంఎస్ విభాగాన్ని అభినందించారు. విభాగాధిపతి ఆచార్య కె.రామమోహనరావు శిక్షణ కార్యక్రమం విధానం, స్వరూపాన్ని వివరించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, శిక్షణార్థులు హాజరయ్యారు.

నేడు గ్లోబల్ ఎడ్యుకేషన్ మీట్

ద్వారకానగర్ (విశాఖ దక్షిణం): ద్వారకానగర్ మొదటి లైన్‌లోని నెప్యూటన్ ఎడ్యుకేషన్ కన్సల్‌టెన్సీ కార్యాలయంలో శనివారం గ్లోబల్ ఎడ్యుకేషన్ మీట్ నిర్వహించనున్నట్టు సంస్థ మేనేజర్ బ్రహ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాతగాంచిన విశ్వవిద్యాలయాలు, వాటి ప్రమాణాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఉదయం 10 గం టలకు సాయంత్రం 5 గంటల వరకు మీట్ జరుగుతుందన్నారు. విదేశాలలో చదవాలనుకునే విద్యార్థులు హాజరు కావాలన్నారు. వివ రాలకు 9030463377, 9849025444కు సంప్రదించాలన్నారు.


ఫొటోగ్రాఫర్ల రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): ప్రపంచ ఫొటోగ్రఫీ డేని పురస్కరించుకుని శుక్రవారం ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకులో 200 మందికి పైగా ఫొటోగ్రాఫర్లు రక్తదానం చేశారు. ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియా గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో శనివారం ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. కేశవరావు తెలిపారు.

VIZAG STEEL స్టీల్ సిటీ

రసవత్తరంగా దివ్యాంగుల క్రికెట్ పోటీలు


విజయనగరం, తూర్పుగోదావరి జట్ల మధ్య జరుగుతున్న పోటీ

ఉక్కునగరం (గాజువాక): నార్త్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీలు రెండవ రోజు రసవత్తరంగా సాగాయి. రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఉక్కు స్టేడియంలో జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం రెండు మ్యాచ్‌లు జరిగాయి. ఉదయం విజయనగరం, తూర్పుగోదావరి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విజయనగరం జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. ఇందులో మోహన్‌రావు 33 అత్యధిక పరుగులు చేయగా ప్రత్యర్థి జట్టుకు చెందిన నాని నాలుగు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తూర్పు గోదావరి జట్టు 13.3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 112 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఈ జట్టులో రాజు 45, బలరాం 28 పరుగులు చేసి జట్టుకు విజయంలో కీలక పాత్ర పోషించారు. రెండవ మ్యాచ్ వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో మ్యాచ్‌ను 10 ఓవర్లకు కుదించారు. శ్రీకాకుళం జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. విశాఖ జట్టు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేశారు. శ్రీను 32, శంకర్ 25 పరుగులు చేశారు.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం జట్టు 10 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టానికి 89 పరుగులు చేసి పరాజయం పాలైంది. ఈ టోర్నమెంట్‌లో రెండు విజయాలు సాధించిన విశాఖ, తూర్పుగోదావరి జట్లు మొదటి, రెండు స్థానాల్లో ఉండడంతో బుధవారం రెండు జట్ల మధ్య ఫైనల్ నిర్వహించనన్నామని రాష్ట్ర దివ్యాంగుల సంఘం కార్యదర్శి ఎస్. మధుసూదన్ నాయక్ తెలిపారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


అడ్వైజరీ బోర్డు చైర్మన్ భూమ్‌రావుతో ప్రతినిధులు

ఉక్కునగరం (గాజువాక): స్టీల్‌ప్లాంట్‌లోని కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు కోరారు. కేంద్ర కాంట్రాక్ట్ లేబర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఎస్.భూమ్‌రావు స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో శుక్రవారం సమావేశమయ్యారు. విశాఖ పర్యటనలో భాగంగా ఆయన స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించగా అక్కడ ఆయనకు ఉక్కు ఈడీ దిబాషిస్‌రే స్వాగతం పలికారు. ఈడీ (వర్క్స్) కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ఈఎస్ఐ ఆస్పత్రిని తాత్కాలిక ప్రాతిపదికన గాజువాక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. విధి నిర్వహణ లో మృతి చెందిన వారి కుటుంబీకులకు ఉపాధి కల్పించాలని కోరారు. కార్మిక శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ మిశ్రా, ఈడీ (వర్క్స్) పి.కె.రత్, డీజీఎం (సీఎల్‌సీ) కె.శ్రీనివాసరా వు, శ్రీనివాసరాజు, పాండే (సిటూ), బొడ్డ గోవింద్, పిట్టారెడ్డి (వైఎస్సార్‌టీయూసీ), మంత్రి మూర్తి (ఇంటక్), మంత్రి రవి (ఏఐటీయూసీ), బొడ్డు పైడిరాజు, కత్తి ముత్యాలు (టీఎన్‌టీయూసీ), అప్పలరాజు (హెచ్ఎంఎస్), ఎస్. రాధాకృష్ణన్ (ఎఫ్ఎండీ) పాల్గొన్నారు.

'గురజాడ' నిర్వహణపై విజిలెన్స్‌కు ఫిర్యాదు

ఉక్కునగరం(గాజువాక): స్టీల్‌ప్లాంట్ గురజాడ కళాక్షేత్రం నిర్వహణపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిలో భాగంగా వడ్లపూడికి చెందిన జె.అప్పలనాయుడు గురజాడ నిర్వహణ అధికారి కె.కృష్ణపై శుక్రవారం స్టీల్‌ప్లాంట్ విజిలెన్స్ జీఎంకు ఫిర్యాదు చేశారు. 2013లో మృతి చెందిన తన సోదరుడు పేరుపై ఈనెల 17న గురజాడ కళాక్షేత్రం బుక్ చేయడం, పిల్లలు లేని మరో సోదరుడు పేరిట ఈనెల 16 న కళాక్షేత్రం కోసం దరఖాస్తు చేశారన్నారు. కొంత మంది ఉన్నతా కా రుల మద్దతుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశా రు. ఈ నెల 16, 17 తేదీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరి పి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై కృష్ణను వివరణ కోరగా ఉద్యోగి పదవీ విరమణ చేసిన ఐదేళ్ల వరకు వారి కుటుంబీకులకు కేటాయించే నిబంధన ఉందన్నారు. వీరకుమార్ కుమార్తె ప్రవల్లిక వివాహానికి అధికారిక రికార్డుల మేరకు అనుమతి మంజూరు చేశామన్నారు. ఈ అంశంపై ఎటువంటి విచారణ జరిగినా అభ్యంతరం లేదన్నారు.

పరిహారం నిర్ణయిస్తేనే భూముల అప్పగింత

హైవే సర్వే పనులను అడ్డుకున్న రైతులు

సబ్బవరం(పెందుర్తి): అనకాపల్లి–ఆనందపురం ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ సర్వేను ఇరువాడ రైతులు శుక్రవారం అడ్డుకున్నారు. రోడ్డు విస్తరణకు తమ వద్ద నుంచి సేకరించే భూమికి పరిహారం నిర్ణయించిన తరువాతే సర్వే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సేకరించబోయే భూములకు మూడు రెట్లు పరిహారాన్ని చెల్లించాలన్నారు. సాగుభూముల మధ్య నుంచి రోడ్డు వేయనున్నందున గ్రామాన్ని, ఆయా భూములను అనుసంధానం చేసేందుకు బ్రిడ్జి లేదా డైవర్షన్ ఏర్పాటు చేయాలని కోరారు. సరుగుడు తోటలు, బోర్లు, చెట్లుకు పరిహారం నిర్ణయిస్తేనే భూములు ఇవ్వడానికి అంగీకరిస్తామని, అంతవరకు సర్వే చేయనివ్వబోమని రైతులు హెచ్చరించారు. దీనికి స్పందించిన ఏన్‌హెచ్–16 డీటీ డి.శ్రీనివాసరావు రైతులు పనులను అడ్డుకున్నందున సర్వే నిలిపివేసి, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ హరీష్, ఆర్ఐ భాస్కరరావు, లైసెన్స్‌డ్ సర్వేయర్ ఎల్.ఎస్.నాయుడు, ఇరువాడ సర్పంచ్ బలిరెడ్డి ఏర్రినాయుడు, రైతులు బలిరెడ్డి అప్పారావు, దాడి నరసింగరావు, గెడ్డం సూర్యనారాయణ, గెడ్డం బంగారయ్య, ఉల్లి పెంటయ్య, శియాద్రి అప్పారావు, గొర్లి సింహాచలం, పైడింనాయుడు, సన్నిబాబు పాల్గొన్నారు.



సర్వేను అడ్డుకుని అధికారులతో మాట్లాడుతున్న రైతులు

మధురానగర్ పాఠశాలకు జాతీయ పురస్కారం

సీతంపేట (విశాఖ ఉత్తర) :

జీవీఎంసీ 13వ వార్డు పరిధి మధురానగర్‌లో ఉన్న జీవీఎంసీ హైస్కూల్ జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ–2016కు ఎంపికైంది. ఈ మేరకు కేంద్ర మానవ వనరుల శాఖ నుంచి సమాచారం వచ్చినట్టు పాఠశాల హెచ్‌ఎం వై.కృష్ణ తెలిపారు. రాష్ట్రంలో 44 పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయ–2016కు ఎంపిక కాగా, వీటిలో 21 పాఠశాలలు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయకు ఎంపికయ్యాయన్నారు. విశాఖ నుంచి మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఒక్కటే ఈ అవార్డు అందుకుంటుందని వివరించారు. పాఠశాల పరిసరాలు, పరిశుభ్రత, మరుగుదొడ్లు, తరగతి గదులు, వెంటిలేషన్ తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకొని అవార్డు ఎంపిక ప్రక్రియ జరిగిందని ఆయన వెల్లడించారు. వచ్చే నెల ఒకటో తేదీన న్యూఢిల్లీలో జరగనున్న ఓ కార్యక్రమంలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారంతో పాటు రూ.50వేల నగదు అందుకోనున్నామని చెప్పారు. పురస్కారానికి మధురానగర్ పాఠశాల ఎంపికవడంపై అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



మధురానగర్‌లోని జీవీఎంసీ హైస్కూల్

రైల్వేలో 'స్వచ్ఛ్ పక్వాడా'

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర) : రైల్వే మంత్రిత్వశాఖ పిలుపు మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్ నిర్వహిస్తున్న 'స్వచ్ఛ్ పక్వాడా' ముందుకు సాగుతోంది. వాల్తేర్ డివిజన్‌లోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, రాయగడ, కోరాపుట్, జగదల్‌పూర్ రైల్వేస్టేషన్లు, పరిసర ప్రాంతాలు, రైల్వే కాలనీలు, విశ్రాంతి గృహాలు, డార్మెటరీలు, రన్నింగ్ రూమ్, ఆస్పత్రులు, హెల్త్ యూనిట్లు, కాలేజీలు, స్కూళ్లవద్ద పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త వేయొద్దనే నినాదాలతో కూడిన పోస్టర్లు అతికించి ప్రయాణికులకు సందేశాన్నిస్తున్నారు. డీఆర్‌ఎం సందేశంతో కూడిన వీడియోలు, అనౌన్స్‌మెంట్ల ద్వారా ప్రయాణికులకు శుభ్రత గూర్చి వివరిస్తున్నారు.

అనాథ వృద్ధురాలికి ఆశ్రయం

ఆరిలోవ (విశాఖ తూర్పు) : ఆరిలోవకు చెందిన ఓ అనాథ వృద్ధురాలికి ఆశ్రయం లభించింది. నా అన్నవారు ఎవరూ లేకపోవడంతో అనాథగా మిగిలిన ఆ వృద్ధురాలికి ఓ స్వచ్ఛంద సంస్థ ఆశ్రయం కల్పించింది. మామిడి సుమిత్ర (65) కుటుంబం ఆరిలోవ ప్రాంతం టి.ఐ.సి పాయింట్ దరి అద్దెంట్లో ఉండేది. ఆమె భర్త 30 ఏళ్లక్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి కూలి పనులు చేసుకుంటూ ఒక్కగానొక్క కొడుకును పెంచుకొంటూ వచ్చింది. ఆ కుమారుడికి వివాహమైంది. ఆయన వద్దే ఇన్నాళ్లూ కలసి ఉండేది. ఆ కుమారుడు కూడా ఈ ఏడాది జూన్‌లో అనారోగ్యంపాలై మృతిచెందాడు. దీంతో ఆమె అనాథైంది. కోడలు కూలి పనులు చేసుకుంటూ అద్దెంట్లో ఉండేది. ప్రస్తుతం వృద్ధురాలు ఆమెకు కూడా భారంగా మారింది. ఈ విషయం గుర్తించిన స్థానిక అమ్మానాన్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆమెను అనాథాశ్రమంలో చేర్పించాలని సంకల్పించారు. వెంకోజీపాలెంలో ఉన్న రామానంద ఆశ్రమ నిర్వాహకులు జ్ఞానానంద స్వామీజీని కలసి విషయం చెప్పారు. స్వామీజీ అంగీకరించడంతో శుక్రవారం సుమిత్రను సొసైటీ సభ్యులు ఆశ్రమంలో చేర్పించారు. దీంతో ఆమెకు నీడ కల్పించినవారయ్యారు. ఆమె కుమారుడు మృతిచెందినప్పుడు కూడా సొసైటీ సభ్యులు చందాలు పోగుచేసి అంత్యక్రియలు జరిపించారని అక్కడి వారంతా గుర్తుచేసుకున్నారు. సొసైటీ సభ్యులను స్థానికులు అభినందించారు.



సుమిత్ర

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశం

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు) : ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మండల స్థాయి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా పనుల ప్రగతిని సమీక్షించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు సెప్టెంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలతోపాటు, సీసీ రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మెటీరియల్ కాంపొనెంట్ కింద రోడ్డు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ కళ్యాణ చక్రవర్తి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి



శ్రీనివాసరావు

సీతమ్మధార (విశాఖ ఉత్తరం): అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం సమీపంలో కారు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. నర్సింహనగర్‌కు చెందిన ఎ.శ్రీనివాసరావు (54) యునైటెడ్ ఇండియా బీమా సంస్థలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం మోటారు సైకిల్ మీద అక్కయ్యపాలెం నుంచి గురుద్వారా వస్తున్నాడు. పోర్టుస్టేడియం సమీపంలో గల వినాయకుని ఆలయం దగ్గరకు వచ్చే సరికి గాజువాక నుంచి గురుద్వారా వైపు వస్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీ కొట్టడంతో శ్రీనివాసరావు రహదారిపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయం కావడంతో స్థానికులు ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యంలో ప్రాణాలు విడిచాడు. నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా కొటక్ మహీంద్ర బ్యాంకు వజ్రోత్సవాలు

బ్యాంకుల విలీనానికి వ్యతిరేకంగా 22న దేశవ్యాప్త సమ్మె

ద్వారకానగర్ (విశాఖ దక్షిణ) : కొటక్ మహీంద్ర బ్యాంకు వజ్రోత్సవాలు శుక్రవారం ఆశీలమెట్టలోని వేమన మందిరంలో ఘనంగా నిర్వహించారు. అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల ప్రవేటీకరణకే కేంద్రం మొగ్గు చూపుతోందని, ఆ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఈ నెల 22న దేశవ్యాప్తంగా సమ్మె చేయనున్నట్టు ప్రకటించారు. సెప్టంబర్ 15న ఢిల్లీలోని లక్ష మంది ఉద్యోగులతో పార్లమెంట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21 న ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పేరుకుపోయిన మొండి బకాయిలను వసూళ్లకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ఆందోళన చేపడతామన్నారు. 21 ప్రభుత్వం రంగ బ్యాంకులు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.లక్షా46 వేల కోట్లు లాభాలు ఆర్జించగా రూ. 1500 కోట్లు మాత్రమే నికర లాభం కింద ప్రభుత్వం చూపుతోందని ఆరోపించారు. యూనియన్ చైర్మన్ కె. కృష్ణన్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులను కాపాడుకుంటూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేలా పనిచేయాలన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ కార్యదర్శి వి. మధుసూదన, ప్రధాన కార్యదర్శి కె.జె. రామకృష్ణరెడ్డి, ఎ. చంద్రశేఖర్, పి. వీరారెడ్డి, ఎ.యుగంధర్, టి. సుధాకర్‌రెడ్డి, కె. నర్సింహమూర్తి, వి. నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

మరింత సుందరంగా బీచ్ పరిసరాలు



అధికారులతో సమీక్షిస్తున్న జీవీంఎంసీ కమిషనర్ హరినారాయణన్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు) : బీచ్ పరిసర ప్రాంతాలను మరింత అందంగా తీర్చిదిద్దేందకు చర్యలు తీసుకుంటున్నామని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ తెలిపారు. ఆర్కేబీచ్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాలను పరిశీలించి.. చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. అన్ని పార్కుల్లో మరమ్మతులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. అన్ని పార్కుల్లో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని, పాడైన ఆటపరికరాలను మార్చించి పిల్లలు ఆడుకోడానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఆర్కేబీచ్ లోపలున్న షాపులను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనవసరమైన వస్తువులు, బాక్సులు తొలగించి బీచ్ అంతా పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలని ఏసీపీలు వెంకటేశ్వరరావు, అమ్మాజీలను ఆదేశించారు. సాగరతీరంలో ఉన్న పనికి రాని పోస్టర్లను తీసివేయాలని, విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు. బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచేందకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో జీవీఎంసీ జోన్–2 జెడ్సీ పి.నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.

అవగాహన లేమితోనే పరిశ్రమల్లో ప్రమాదాలు

ఆసియా పసిఫిక్ రిస్క్ మేనేజ్‌మెంట్ సీఈవో బాలకృష్ణన్



సదస్సులో మాట్లాడుతున్న సాంబశివరావు, చిత్రంలో ఆసియా పసిఫిక్ రిస్క్ మేనేజ్‌మెంట్ సీఈవో బాలకృష్ణన్

విశాఖ సిటీ : సరైన అవగాహన లేకపోవడం వల్లే పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆసియా పసిఫిక్ రిస్క్ మేనేజ్‌మెంట్ సీఈవో ఆర్.ఆర్. బాలకృష్ణన్ అన్నారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఓ హోటల్‌లో వివిధ విభాగాల్లో రిస్క్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరమైన ద్రావణాలు, ఇతర పదార్థాలు సరైన స్థానాల్లో ఉంచకపోవడం వల్లే పరిశ్రమలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు (ఎలెక్ట్) సాంబశివరావు మాట్లాడుతూ గుంటూరులో మిర్చి రైతులు పంటను నిల్వ ఉంచుకునేందుకు పడుతున్న ఇబ్బందులను ఐఆర్‌డీఏ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దుమ్ము, ధూళి కణాల వల్ల జరిగే అనర్థాల గురించి సీపీఎస్ జనరల్ మేనేజర్ రవికిరణ్ వివరించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు


1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం



The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉప గ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



ఓలలాడించిన మహర్షి పద్యనాటకం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రఘునాథరావు తదితరులు



నాటకంలో ఓ సన్నివేశం



వాల్మీకి ప్రత్యక్షం

విశాఖ–కల్చరల్ :

కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అకాడమీ(వీఎండీఏ) వార్షికోత్సవం సందర్భంగా వారం రోజు పాటు నిర్వహించిన నేషనల్ ఎమినెన్స్ అవార్డు ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు సందర్భంగా మహర్షి వాల్మీకి పద్యనాటకాన్ని ప్రదర్శించారు. ప్రముఖ రంగస్థల దర్శకుడు, నంది అవార్డు గ్రహీత డాక్టర్ మీగడ రామలింగస్వామి దర్శకత్వంలో ఆయన బృందం ప్రదర్శించిన పద్య నాటకం ఎంతగానో ఆకట్టుకుంది. వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరొందిన మహాకవి, రామాయణాన్ని రాసిన ఆయన సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తించి..ఇతడే శ్లోకమనే ప్రక్రియను కనుగొనే ఇతివృత్తంతో మహర్షి జీవిత విశేషాలు, భారతీయ రామాయణం, శ్రీరాముల సీతాదేవుల కల్యాణం..నుంచి లవకుశులిద్దరు సీతారాముల కలయిక వంటి సన్నివేశాలు రక్తికట్టించాయి. తొలుత కార్యక్రమాన్ని వీఎండీఏ అధ్యక్షుడు సీఎస్ఎన్ రాజు, జీఆర్కే ప్రసాద్(రాంబాబు) డాక్టర్ మీగడ రామలింగస్వామి, ముఖ్యఅతిథిగా హాజరైన కనక మహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పి. రఘునాథరావు, విజయ నిర్మాణ్ కంపెనీ అధినేత డాక్టర్ సూరపనేని విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

లా వర్సిటీకి రూ.35 కోట్ల కేటాయింపు

సబ్బవరం(పెందుర్తి) : దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి 2017–18 సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.35 కోట్లు నిధులను కేటాయించారు. ఈ నిధులను నాలుగు త్రైమాసికాలుగా రూ.8.75 కోట్లు చొప్పున విడుదల చేస్తారు. నిర్మాణాలకు సంబంధించి 2వ త్రైమాసిక నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ కార్యదర్శి డి.వెంకట రమణ శుక్రవారం జివో విడుదల చేశారు.

డిప్లమో కోర్సుల్లో నేడు ప్రవేశాలు

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): ఏయూ నిర్వహించే పలు డిప్లమో కోర్సుల్లో శనివారం ప్రవేశాలు కల్పిస్తున్నారు. విదేశీ భాష అధ్యయన విభాగంలో నిర్వహిస్తున్న సాఫ్ట్‌స్కిల్స్, స్పేనిష్, జపనీస్, ఫ్రెంచ్, జర్మన్ భాష కోర్సుల్లో ప్రవేశాలను శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహిస్తారని విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్.మూర్తి తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నేరుగా తమ విద్యార్హత తెలియజేసే సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

సంగీతంలో డిప్లమో కోర్సులు...

ఏయూ సంగీత విభాగంలో నిర్వహిస్తున్న డిప్లమో ఇన్ లైట్ మ్యూజిక్, డిప్లమో ఇన్ డివోషనల్ సాంగ్స్ కోర్సులకు ఇంటర్ విద్యార్హత కలిగిన వారు అర్హులని విభాగాధిపతి ఆచార్య సరస్వతి విద్యార్థి తెలిపారు. కర్నాటక సంగీతంలో, కూచిపూడి నృత్యంలో డిప్లమో కోర్సులకు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు కల్పిస్తామని చెప్పారు.

ఘనంగా ఎన్ఎస్‌టీఎల్ ఆవిర్భావ దినోత్సవం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బిస్త్. చిత్రంలో ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ నందగోపన్ తదితరులు

ఎన్ఏడీ జంక్షన్ (విశాఖపశ్చిమ): నేవల్ నేవల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరేటరీస్‌తో తూర్పు నావికాదళం సత్సంబంధాలు కొనసాగాలని ఈఎన్ఎస్ చీఫ్ వైస్‌అడ్మిరల్ హెచ్‌సీఎస్ బిస్త్ అన్నారు. ఎన్ఎస్‌టీఎల్ 48వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఎన్ఏడీలోని మానసి ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి బిస్త్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌టీఎల్ నుంచి నౌకాదళానికి అత్యాధునిక వ్యవస్థతో కూడిన ఆయుధాలు మరిన్ని అందించాలని సూచించారు. 48 ఏళ్లలో లేబొరేటరీ సాధించిన విజయాల గురించి సంస్థ డైరెక్టర్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ నందగోపాల్ వివరించారు. ఈ సందర్భంగా లేబొరేటరీ సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను శాస్త్రవేత్తలు వీవీఎస్ భాస్కరరాజు, బోధి సత్వరాయ్‌కు ఈఎన్ఎస్ చీఫ్ బిస్త్ చేతుల మీదుగా అందించారు. అనంతరం సంస్థ ఉద్యోగులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం హెలెన్ కెల్లర్ అంధుల పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎన్ఎస్‌టీఎల్ ప్రథమ మహిళ, మహిళా కల్యాణ్‌మంచ్ అధ్యక్షురాలు లలితా నందగోపాల్ చేతుల మీదుగా బహుమతులందించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌టీఎల్ టెక్నాలజీ డైరెక్టర్ హెచ్ఎన్ దాస్‌తోపాటు డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు, ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జైన్ మందిరంలో పర్యూషణ మహోత్సవాలు

తాటిచెట్లపాలెం (జనరల్): విశాఖపట్నం పూర్ణా మార్కెట్ దరి శ్రీ క్రాంతి థియేటర్ రోడ్డులో గల జైన్ ఆలయంలో పర్యూషణ మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభయ్యాయి. ఇవి ఎనిమిది రోజులపాటు జరగనున్నాయి.

విశాఖపట్నంలోని జైనులందరూ ఉదయం ఆరు గంటల నుంచి పూజల్లో పాల్గొంటున్నారు. గుజరాత్, అహ్మదాబాద్ నుంచి నలుగురు వీర్ సైనిక్ బోధనలు చేస్తున్నారు. రోజూ భక్తి సంధ్య గీతా కార్యక్రమాలు నిర్వహిస్తామని జైన్ టెంపుల్, సంభవ్‌నాథ్ జైన్ సేవా మండల్ సభ్యులు తెలిపారు.

బోలార్డ్ ఫుల్‌టగ్ నిర్మాణ పనులకు శ్రీకారం



టగ్గుల పనుల ప్రారంభ కార్యక్రమంలో షిప్‌యార్డ్ సీఎండీ ఎల్.వి.శరత్‌బాబు, ఉన్నతాధికారులు

మల్కాపురం(విశాఖ పశ్చిమ):

ఇండియన్ నేవి కోసం హిందుస్తాన్ షిప్‌యార్డ్‌లో 10 టన్నుల సామర్థ్యం గల బోలార్డ్ ఫుల్‌టగ్ కీలు(నిర్మాణ)పనులకు సంస్థ సీఎండీ రియర్ అడ్మిరల్ ఎల్.వి.శరత్ బాబు పూజలు చేసి ప్రారంభించారు. సంస్థ ఆవరణలో శుక్రవారం జరిగిన ఈ కీలు పనులలో సీఎండీతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇండియన్ నేవి ఆరు బోలార్డ్ టుగ్గులు ఆర్డర్ ఇవ్వగ అందులో బహదూర్, ఆజా అను పేర్లతో నిర్మాణమవుతున్న రెండు టగ్గులకు శుక్రవారం పనులు ప్రారంభించారు. పది టన్నుల సామర్థ్యం, 26 మీటర్ల పొడవు, 8 మీటర్ల వెడల్పు, 12 నాట్లు వేగంతో ప్రయాణించే ప్రత్యేకతలు ఈ నౌకలో ఉన్నాయి.





'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం : క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, ఎ.ఎస్.ఆర్.నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనే తల్లిదండ్రులు ఆగస్టు 29లోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫోటోపాటు రూ.1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న సీడీ అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 9010203717

ఆహా ఏమి రుచీ..



జామకాయ సువాసనకు ఎవరైనా ఫిదా కావాల్సిందే. మరి చెట్లమీద సంచరించే ఉడుత కంట జామకాయ పడితే ఊరుకుంటుందా? చటుక్కున కొరికేయదూ.. జీవీఎంసీ మధురవాడ జోనల్ కార్యాలయంలో ఉన్న జామ చెట్టుపై శుక్రవారం ఉదయం ఓ ఉడుత జామ పండును తింటూ అందరి దృష్టిని ఆకర్షించింది. కొద్ది క్షణాల్లోనే గ్యాప్ ఇవ్వకుండా లాగించేసింది.

– మధురవాడ (భీమిలి)

ఎనిమిది పిల్లలకు జన్మనిచ్చిన మొసలి

ఆరిలోవ (విశాఖతూర్పు): జూలో ఓ ఉప్పునీటి మొసలి ఎనిమిది పిల్లలకు జన్మనిచ్చింది. అయితే మరికొన్ని పిల్లలు బయటపడే అవకాశం ఉందని జూ సిబ్బంది చెబుతున్నారు. రెండు నెలల క్రితం జూలో మొసళ్ల కొలను ఒడ్డును తుప్పల చాటున మొసళ్లు గుడ్లు పొదగడానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే. వాటి గుడ్లు పొదిగి పిల్లలు చేయడానికి వీలుగా ఇసుక వేసి కొంత లోతుగా చేశారు. దానిలో ఓ ఉప్పు నీటి మొసలి గుడ్లు పెట్టింది. గురువారం నాలుగు పిల్లలు బయటపడగా శుక్రవారం మరో నాలుగు పిల్లలు బయటపడ్డాయి. ఒక తడవకు మొసలి 30 నుంచి 40 గుడ్లు పెడుతుంది. వాటిలో కొన్ని పాడవగా మిగిలినవి పిల్లలుగా పొదగబడి బయటపడతాయి. అలా రెండు రోజుల్లో ఎనిమిది పిల్లలు బయటపడ్డాయి. మిగిలిన గుడ్లు నుంచి మరికొన్ని పిల్లలు మరో ఒకటి, రెండు రోజుల్లో బయటపడే వీలుందని సిబ్బంది భావిస్తున్నారు.

గణపయ్యా ఎన్నెన్ని రూపాలయ్యా






గణనాథుడు పూజలందుకోవడానికి సిద్ధమయ్యాడు. వివిధ రూపాల్లో రంగులద్దుకుంటున్నాడు. రోడ్డు ప్రక్కల పెద్ద పెద్ద విగ్రహాలు చూపరులను ఆకర్శిస్తున్నాయి. ఈ నెల 25వ తేదీన వినాయక చవితిని నగర ప్రజలు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

– ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం




ఓ విద్యార్థి క్రియేటివ్ థాట్

విశాఖ పోలీసు లోగో రూపకర్త కె.క్రాంతి స్వరూప్



విశాఖ పోలీస్ అంటే ఒక మార్కు ఉండాలని పోలీస్ కమిషనర్ టి.యోగానంద్ ఆలోచనలకు ఓ మదిలో ఆలోచన రేకెత్తించింది. దీనిపై సమగ్ర సర్వే చేపట్టి ఒక రూపాన్ని కల్పించి కమిషనర్ చేతుల మీదుగా రూ.20వేలు రివార్డు చేజిక్కించుకున్నాడు. తాను రూపొందించిన పోలీస్ లోగో విశాఖలో ప్రతి పోలీస్ ధరించటంఎంతో ఆనందంగా ఉందని క్రాంతి స్వరూప్ చెబుతున్నాడు. లోగో రూపకల్పనలో తన తండ్రి శ్రీనివాసరావు సలహాలు తీసుకోవటం కూడా తనకు సహకరించిందని తెలిపాడు. ప్రస్తుతం క్రాంతి స్వరూప్ హైదరాబాద్‌లో నారాయణ ఐఏఎస్ అకాడమీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ సందర్భంగా సాక్షితో స్వరూప్ మాట్లాడాడు. ఆ వివరాలు...

– అల్లిపురం(విశాఖ దక్షిణ)

విశాఖ పోలీస్ అంటే గుర్తుకొచ్చే విధంగా లోగోలో డాల్ఫిన్ నోస్, లైట్ హౌస్‌ను ఎంచుకోవటం జరిగింది. ఇది విశాఖకు ఒక మార్కు. ప్రపంచ దేశాల్లో డాల్ఫిన్ నోస్‌కు ఆ గుర్తింపు ఉంది. అందువల్లే దానిని ఎంచుకున్నా..

విజన్ : విశాఖ పోలీస్‌కు ముందు చూపు ఎక్కువ అని తెలియజేసేందుకు విజన్ ఎంచుకున్నా.

స్నేహ భావం : ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహసంబంధాలుండాలన్న ఉద్దేశంతో లోగోలో షేక్‌హ్యాండ్ సింబర్ వాడా.

సమానత్వం : కులమతాలకు అతీతంగా పోలీసు సేవలు సమానంగా ఉండాలనే ఉద్దేశంతో త్రాసు గుర్తును ఎంచుకున్నా.

ఆకుపచ్చ రంగు : నమ్మకానికి గుర్తుగా ఆకుపచ్చ రంగు ఎంచుకున్నాను.

ఖాకీ రంగు : హుందాతనానికి గుర్తుగా ఖాకీ రంగు ఎంచుకున్నా.

నలుపు రంగు : భద్రతకు భరోసా ఈ రంగు. ప్రజల ఆస్తులకు నిత్యం కాపలా కాస్తు, ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించటం.

చిత్రం భళారే... వి-చిత్రం

ఫొటో.. ఎన్నో భావాలు
మరెన్నో అనుభూతులు
సరదాలు..సరసాలు
బాల్యంలో చిరునవ్వులు
వృద్ధాప్యంలో బోసినవ్వులు
ప్రేమకావ్యాలు..ముద్దూముచ్చట్లు
పరహారాణాల పడుచు అందాలు
నూనూగు మీసాల చిలిపితనాలు
కష్టాలు..కన్నీళ్లు
నిన్ను నిన్నులా చూపించే
ప్రియ నేస్తాం
ఇవన్నీ జస్ట్ వన్‌క్లిక్..
ఆ క్లిక్‌లో ఎన్నెన్ని కిక్‌లో..
మనం మరణించినా
ఫొటో మాత్రం సజీవం
ఆ ఛాయాచిత్రానికి నేడు హ్యాపీ బర్త్‌డే


ఆకాశంలో మెరుపులు.. సంద్రంలో పసిడి తళుకులు


బాబుకు ప్రేమతో...: తన కుమారుడికి సైకిల్ నేర్పిస్తున్న తండ్రి

వివిధ సందర్భాలలో సాక్షి ఫొటోగ్రాఫర్లు తీసిన కొన్ని అపురూపాలు



నాలుకపై హారతి : ఓ ఉత్సవంలో కళాకారుడిలా...


మమతల తల్లి : కలెక్టరేట్ గ్రీవెన్స్‌కు వచ్చిన ఓ తల్లి తన ఇద్దరి పిల్లలను మరో మాతృమూర్తికి అప్పగించగా.. ఇలా విసురుతూ కనిపించింది.


లైఫ్ ఈజ్ కలర్‌ఫుల్ : హోలీ సందర్భంగా...


చందమామలు ఆడగా.. సంద్రం మురిసిపోదా...

ప్రతి క్లిక్‌లోనూ కిక్



- ఫొటోగ్రఫీలో అద్భుతాలు సృష్టిస్తున్న సురేష్ శర్మ
- నేడు విశాఖలో మాజీ సైనికోద్యోగి తీసిన ఛాయా చిత్రాల ప్రదర్శన

విశాఖ సిటీ :

ఆయనో మాజీ సైనికోద్యోగి. విధి నిర్వహణలో గన్ పట్టుకుని ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాంచారు. ప్రవృత్తి ఫొటోగ్రఫీ. కాలగర్భంలో కలిసిపోయే చరిత్రను సజీవంగా నిలిపేలా ఎన్నో విలువైన రూపాలను ఎప్పటికీ నిలిపి ఉంచే ఛాయాచిత్రాల్ని ఆయన తన కెమేరాలో బంధించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా చిత్రాలు తీస్తూ ఖ్యాతిగడించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రముఖ ఫొటోగ్రాఫర్ సురేష్ శర్మపై కథనం.

మంచు ముంచేస్తున్నా.. ఎడారి ఇసుకలో కూరుకుపోతున్నా.. చలి వణికిస్తున్నా.. విష జంతువులు వేటాడేందుకు ఉరుకుతున్నా.. ఆ కెమేరా మాత్రం క్లిక్ మంటూనే ఉంటుంది. అద్భుతమైన చిత్రాల్ని ప్రపంచానికి చూపిస్తునే ఉంటుంది. అందమైన, విభిన్నమైన, ఆకట్టుకునే ఫొటోలు తన కెమేరాలో బంధించడానికి కష్టమైనా ఇష్టంగా ప్రయత్నిస్తూనే ఉంటారు సురేష్ శర్మ. ఛండీఘర్‌కు చెందిన సురేష్ శర్మ ఇండియన్ ఆర్మీలో పనిచేశారు. 1984 నుంచి 1990 వరకూ ఆర్మీలో పనిచేశారు. ఆ తర్వాత తనకిష్టమైన ఫొటోగ్రఫీపై ఆసక్తి పెంచుకున్నారు. ముఖ్యంగా సురేష్ శర్మకు ట్రావెలింగ్‌తో పాటు ఫొటోగ్రఫీపై మక్కువ ఎక్కువ. చిన్నతనం నుంచి ఇంట్లో ఉండే కెమేరాలతో ప్రయోగాత్మకమైన ఫొటోలు తీసేందుకు ప్రయత్నించేవారు. క్రమంగా అదో హాబీగా మారిపోయింది. ఆర్మీ నుంచి రిటైర్ అయ్యాక.. పూర్తిస్థాయి ఫొటోగ్రాఫర్‌గా అవతారమెత్తారు.





భారత్ సౌందర్యాన్ని బంధిస్తారు

దేశంలోని సంస్కృతి, సంప్రదాయం, వారసత్వ సంపదపై ప్రేమ ఉన్న సురేష్ శర్మ.. తన ఫొటోగ్రఫీకి వాటినే సబ్జెక్టులుగా ఎంపిక చేసుకున్నారు. ప్రకృతి రమణీయతను సొంతం చేసుకున్న మన దేశంలో ప్రతి అణువూ అందంగా కనిపిస్తుందని ఆయన భావన. అందుకే కెమేరా కంటికి కనిపించే ప్రతి క్షణాన్ని ఎంతో అందంగా బంధించేందుకు ప్రయత్నిస్తారు. ఇప్పటి వరకూ జమ్ము, రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, ఉత్తరప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమ బంగా, గుజరాత్.. ఇలా అనేక రాష్ట్రాల్లో తిరుగుతూ వైల్డ్‌లైఫ్, నేచర్ ఫొటోలు తీస్తుంటారు.

కింగ్ కోబ్రా వాహనంలో..

పాములు, వాటి జీవనసరళి, పాముకాటు వల్ల వచ్చే అనర్థాలు, పాములెందుకు కాటేస్తాయనే అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సురేష్‌శర్మ స్నేక్ సెల్ ప్రాజెక్టు పేరుతో ప్రత్యేక యాత్రలు చేస్తున్నారు. ఇందుకోసం తానే స్వయంగా కింగ్ కోబ్రా అనే వాహనాన్ని తయారు చేసుకొని దానిపైనే దేశాటన చేస్తున్నారు. నేషనల్ జాగ్రఫీ సొసైటీ భాగస్వామ్యంతో రెండు వైల్డ్ లైఫ్ ఫిల్మ్ ప్రాజెక్టులు నిర్వహిస్తున్నారు. నేచర్ కన్జర్వేషన్ ఎడ్యుకేషన్ మిషన్ పేరుతో.. తాను తీసిన ఫొటోల ద్వారా ప్రజల్లో ప్రకృతిపట్ల బాధ్యత పెంపొందించాలన్నదే ఆయన లక్ష్యం. రచయితగానూ సురేష్ శర్మ అద్వీతయ ప్రతిభ కనబరుస్తున్నారు. ఇండియన్ ఆర్మీపై, ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోని మిగ్–21పైనా రెండు కాఫీటేబుల్ బుక్స్ రచించి దేశాధికారుల మన్ననలు అందుకున్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన విశాఖకు చేరుకున్నారు. విశాఖ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌లో సురేష్ శర్మ తీసిన ఛాయా చిత్రాలూ ప్రదర్శించనున్నారు.

